



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 1 సంచిక : 211 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం బుధవారం 10 జూన్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 211 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM WED 10 JUNE 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur




## ‘మమ్మల్ని కాదు, ఫ్యాక్టరీని కాపాడండి

### క్షతగాత్రుడి మాటలతో కదిలిపోయాను

- విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఘోర ప్రమాదం
- విశాఖలో మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించిన లోకేష్
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, శాశ్వత ఉద్యోగం హామీ
- కేంద్ర మంత్రి కుమారస్వామి, రాష్ట్ర మంత్రి లోకేష్ పరామర్శ
- ప్రమాద కారణాలపై ముగ్గురు సభ్యులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు
- ఉక్కు కర్మాగారాన్ని కాపాడాలంటూ ఆసుపత్రిలో క్షతగాత్రుడి విజ్ఞప్తి

- మిగతా 2లో

## నేడు విశాఖ వెళుతున్న జగన్..

### స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధితులకు పరామర్శ

- మొన్న విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఘోర ప్రమాదం
- ఎనిమిది మంది కార్మికుల దుర్మరణం
- ఘటనపై ఇప్పటికే తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన జగన్



**పెన్ పవర్ డెస్క్:**విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని రేకెత్తించింది. ఈ దారుణ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలను, అలాగే గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించేందుకు వైసీపీ అధినేత జగన్ రేపు విశాఖలో పర్యటించనున్నారు. ఈ ప్రమాదంపై జగన్ ఇప్పటికే తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఘటన జరిగిన వెంటనే ఆయన స్పందిస్తూ... బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందేలా చూడాలని స్థానిక వైసీపీ నాయకులను

- మిగతా 2లో



## హైదరాబాద్ లో భారీ వర్షం... పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

- తెలంగాణకు రెండ్రోజుల పాటు ఎల్లో అలర్ట్ జారీ
- ఈదురుగాలులకు కూలిన చెట్లు, నిలిచిన విద్యుత్ సరఫరా
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

**పెన్ పవర్ డెస్క్:**నైరుతి రుతుపవనాల ఆగమనానికి ముందే తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం ముంచెత్తగా, రాష్ట్రంలోని పలు

- మిగతా 2లో



## బాణసంచా గోదాంలో భారీ పేలుడు..

### ఏడుగురు కార్మికులు సజీవ దహనం

**పెన్ పవర్ డెస్క్:**రాజస్థాన్ రాష్ట్రంలో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. మంగళవారం (జూన్ 9) జైపూర్‌లోని ఓ అక్రమ బాణసంచా గోదాంలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురు కార్మికులు సజీవ దహనం అయ్యారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల ద్వారా సమాచారం

- మిగతా 2లో



# వృద్ధి రేటు పెంపుపై సీఎం చంద్రబాబు ఫోకస్..

## పనితీరు ఆధారంగా శాఖలకు స్కోరింగ్

- వివిధ శాఖలకు కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లు నిర్దేశించిన సీఎం
- పనితీరు ఆధారంగా స్కోరింగ్ విధానం అమలుకు నిర్ణయం
- ప్రతి నెలా 12వ తేదీన ఆర్థిక నివేదికల రూపకల్పన
- ఆర్థిక వ్యవహారాల పర్యవేక్షణకు ఏఐ టాస్క్ ఫోర్స్ ఏర్పాటుపై ఆలోచన
- 2047 స్వర్ణాంధ్ర లక్ష్య సాధన కోసం డేటా ఆధారిత పాలనపై దృష్టి

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేం దుకు, వృద్ధి రేటును పరుగులు పెట్టించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యాచరణ ప్రారంభించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) లక్ష్యాలు, ప్రభుత్వ శాఖల పనితీరును కొలిచే కీ–పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల (కేపీఐ)పై ఉన్నతాధికా రులతో సమీక్ష నిర్వహించారు. అమరావతిలోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఆర్థిక, ప్రణాళిక, వ్యవసాయ, రవాణా, పర్యాటక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 2026–27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో వివిధ శాఖలకు కేపీఐలను సీఎం నిర్దేశించారు. జాతీయ సగటు కంటే వెనుకబడిన సూచికలను మెరుగుపరచడమే కాకుండా, అగ్రశ్రేణి రాష్ట్రాలతో సమానంగా లక్ష్యాలను చేరుకోవాలని స్పష్టం చేశారు. కేవలం నిర్దేశిత లక్ష్యాలే కాకుండా, వాస్తవ వృద్ధి (రియల్ గ్రోత్) ఆధారంగా శాఖల పనితీరును అంచనా వేసేందుకు స్కోరింగ్ విధానాన్ని అమలు చేయాలని సీఎం నిర్ణయించారు. రాష్ట్ర, క్షేత్రస్థాయి ఆర్థిక స్థితిగతులను ఎప్పటికప్పుడు విశ్లేషించేందుకు ప్రతి నెలా 12వ తేదీన ఆర్థిక నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. మౌలిక సదుపాయాలపై పెట్టే వ్యయం, ఆర్థిక కార్యకలాపాలను 3.5 రెట్లు పెంచేలా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఆర్థిక వ్యవహారాలను రియల్ టైంలో

- మిగతా 2లో



## వైసీపీ ‘శవ రాజకీయాలు’ చేస్తోంది

- విశాఖ స్టీల్ ప్లాంట్ దుర్ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించిందన్న నారాయణ
- సీఎం, డిప్యూటీ సీఎం, లోకేశ్ ఘటనను పర్యవేక్షిస్తున్నారని వెల్లడి
- 2029 ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు మళ్లీ గుణపాఠం చెబుతారని హెచ్చరిక

**పెన్ పవర్ డెస్క్:**విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ దుర్ఘటనపై కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించిందని మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి.నారాయణ స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జనవాణి గ్రీవెన్స్ సెల్‌లో పాల్గొన్న ఆయన, ఈ ప్రమాదం నేపథ్యంలో తాను తిరుపతిలో పాల్గొనాల్సిన అధికారిక కార్యక్రమాన్ని కూడా రద్దు చేసుకున్నట్లు వివరించారు. బాధితులకు మెరుగైన వైద్యం, తక్షణ సహాయక చర్యలు

- మిగతా 2లో



## ప్రభుత్వ భూములకు నకిలీ పట్టాల సృష్టిపై హైకోర్టు ఆగ్రహం

**పెన్ పవర్ డెస్క్:** ప్రభుత్వ భూములకు నకిలీపట్టాల సృష్టిపై సిట్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. ఖానామెట్ భూములకు నకిలీ పట్టాలు సృష్టించడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ భూమి తనదంటూ పిటిషన్ దాఖలు చేసిన ఇట్టిగా ప్రాపర్టీస్‌కు రూ.5లక్షల జరిమానా

- మిగతా 2లో

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కుట్రల వల్లే ప్రమాదాలు



- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో ఎనిమిది మంది చనిపోవడం బాధాకరమన్న బొత్స
- బాధితులు కోరుతున్న పరిహారం ఇవ్వాలని వ్యాఖ్య
- మృతుల కుటుంబాలకు కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్

- మిగతా 2లో

## ఢిల్లీ హోటల్ అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 8 మంది మృతి

- ఆసుపత్రిలో ఉన్న కుటుంబ పెద్దను చూసేందుకు వచ్చి ప్రమాదంలో చిక్కుకున్న బంధువులు
- ఈ విషయం తెలియకుండానే, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధుడు కన్నుమూత
- ప్రమాదంతో గుర్గావ్ అగర్వాల్ కుటుంబంలో ఎవరూ మిగలకుండా పోయిన వైనం
- హోటల్ యాజమాని, వంట మనిషిని అరెస్ట్ చేసిన పోలీసులు

- మిగతా 2లో



### తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్

## రాజ్య సభ నామినేషన్ తిరస్కరణ

**పెన్ పవర్ డెస్క్:** రాజ్య సభ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణకు గురైంది. తెలంగాణలో నమోదైన ఓ క్రిమినల్ కేసు వివరాలను నామినేషన్‌లో ఆమె వెల్లడించలేదని బీజేపీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎన్నికల సంఘం (ఈసీ) ఈ నిర్ణయం తీసుకుంది. మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురికావడంతో బీజేపీ అభ్యర్థి ఎన్నిక

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# బెజవాడలో కమ్యునిస్టులు ఎక్కడ? నాడు శాసించి... నేడు

విజయవాడ అంటే ముందుగా గుర్తుకొచ్చేది కమ్యునిస్టులు. ఒకప్పుడు బెజవాడలో కమ్యునిస్టుల ప్రాబల్యం ఎక్కువగా ఉండేది. విజయవాడ నగరంలో ఎక్కువగా కమ్యునిస్టు ఓటు బ్యాంకు ఉండేది. సీపీఎం, సీపీఐ బలంగా ఉండేవి. విజయవాడ నగర పాలక సంస్థను కూడా కమ్యునిస్టులు చేజిక్కించుకున్నారు. 1981 నుంచి 1999 వరకూ నగరపాలక సంస్థలో కమ్యునిస్టులు రాజ్యమేలారు. అన్ని డివిజన్లపై పట్టుండేది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో సీపీఐ పలుమార్లు విజయం సాధించింది. కానీ 1999 లో టి. వెంకటేశ్వరరావు చివరి మేయర్ గా కమ్యునిస్టుల తరుపున పనిచేశారు. తర్వాత ఇంత వరకూ కార్పొరేషన్ కూడా దక్కలేదు.

**మారుతున్న పరిస్థితుల్లో...**

మారుతున్న రాజకీయ పరిస్థితుల కారణంతో కమ్యూనిస్టుల ఓటు బ్యాంకు కూడా చెల్లాచెదురయినట్లు కనిపిస్తుంది. విజయవాడలో కమ్యూనిస్టులు పూర్తిగా కనుమరుగయ్యారని చెప్పలేం కానీ, వారి ప్రాభవం మాత్రం కాలక్రమేణా భారీగా తగ్గిపోయింది. ఒకప్పుడు బెజవాడను శాసించిన కమ్యూనిస్టు పార్టీలు, నేడు స్వతంత్రంగా గెలిచే స్థాయిని కోల్పోయి, ప్రధాన పార్టీలతో పొత్తుల మీదే ఆధారపడే స్థితికి చేరుకున్నాయి.బెజవాడలో కమ్యూనిస్టుల పరిస్థితికి సంబంధించిన ముఖ్య విషయాలు:దశాబ్దాల క్రితం ఆధిపత్యం: స్వాతంత్రోద్యమ కాలంలో, ముఖ్యంగా 1934లో విజయవాడలోనే ఆంధ్రా కమ్యూనిస్టు ఉద్యమం పురుడు పోసుకుంది. 1980లు, 90ల వరకు నగరపాలక సంస్థలో తిరుగులేని శక్తిగా ఉండేవి. విజయవాడకు తొలి మేయర్గా సీపీఐ నేత టి.వెంకటేశ్వరరావు పనిచేయడం దీనికి నిదర్శనం.

**ఆధిపత్య పోరుతోనే...**

సీపీఐ, సీపీఎంల మధ్య ఆధిపత్య పోరు, కార్మిక సంఘాల్లో తగ్గిన పట్టు, మారుతున్న రాజకీయ సమీకరణాల వల్ల నగరంలో వీరి ఓటు బ్యాంకు గణనీయంగా పడిపోయింది.ప్రత్యక్ష ఎన్నికల్లో విజయాలు అంతంత మాత్రమే అయినప్పటికీ, కార్మిక, ప్రజా సమస్యలపై నిరసనలు, పోరాటాల్లో వామపక్షాలు ఇప్పటికీ క్రియాశీలకంగానే పనిచేస్తున్నాయి. అయినా సరే కమ్యునిస్టులు గెలిచేటంతగా తమ బలాన్ని పెంచుకోలేకపోతున్నాయి. ప్రజాసమస్యలపైన, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతున్నప్పటికీ కమ్యునిస్టులకు ఓట్లు రాలడం లేదు. దీంతో పట్టున్న బెజవాడ నగరం ఎర్రన్న చేతుల్లో నుంచి చేజారిపోయినట్లే కనిపిస్తుంది. ఇక పుంజుకునే అవకాశాలు కూడా కనిపించడం లేదు. టీడీపీ, వైసీపీ, బీజేపీలు క్రమంగా బలపడటంతో కమ్యూనిస్టుల ఓటు బ్యాంకు చెల్లాచెదురయింది.

# 'మమ్మల్ని కాదు, ఫ్యాక్టరీని కాపాడండి

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంలో మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు, క్షతగాత్రులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. బాధితులను పరామర్శించిన అనంతరం నారా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం కల్పిస్తున్న భరోసాను వివరించారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, కాంట్రాక్ట్ లేదా పర్మనెంట్ అనే తేడా లేకుండా మృతుల కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పిస్తామని ప్రకటించారు.కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ప్రకటించిన వివరాలను లోకేష్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తరపున అదనంగా రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రతి కుటుంబానికి అందిస్తున్నట్లు తెలిపారు. నిన్న రాత్రి ఘటనా స్థలాన్ని సందర్శించిన కుమారస్వామి, ఈ మేరకు హామీ ఇచ్చారని చెప్పారు. కుటుంబంలో చదువుకున్న వారికి పర్మనెంట్ ఉద్యోగం ఇవ్వడంపై కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నిబంధనల గురించి ప్రస్తావించగా, "అవసరమైతే కేబినెట్‌కు తీసుకెళ్లైనా దీన్ని సాధిస్తాను, ఇది నా బాధ్యత" అని కుమారస్వామి స్పష్టం చేశారని లోకేష్ వివరించారు.ప్రభుత్వం కేవలం హామీలు ఇచ్చి చేతులు దులుపుకోదని, బాధితులకు శాశ్వతంగా అండగా నిలుస్తుందని లోకేష్ స్పష్టం చేశారు. "నిన్న సాయంత్రం 4:10 గంటలకు ప్రమాదం జరగగానే కలెక్టర్, సీపీ ఘటనా స్థలానికి చేరుకున్నారు. హోం మంత్రి అనిత, ఎంపీ శ్రీభరత్, పల్లా శ్రీనివాస్ కూడా వచ్చారు. కేంద్ర మంత్రులు కుమారస్వామి, వర్మ కూడా వెంటనే స్పందించి పరిస్థితిని సమీక్షించారు. కుమారస్వామి గారు ఇచ్చిన ఆదేశాల మేరకు, ఈరోజు తేదీ మారేలోపే 8 మంది మృతుల కుటుంబాల అకౌంట్లలోకి తక్షణ సాయంగా రూ.25 లక్షలు జమ చేస్తాం. దీనితో పాటు పీఎఫ్, స్టీల్ ప్లాంట్ నిబంధనల ప్రకారం రావాల్సిన మిగతా పరిహారం కూడా త్వరలోనే అందిస్తాం" అని తెలిపారు. ప్రమాదం జరిగిన తీరుపై లోతైన దర్యాప్తు జరుగుతుందని లోకేష్ అన్నారు. "ఇది కింద నుంచి లీకవ్వలేదు, పైనుంచి పొంగలేదు. ద్రవ ఉక్కు బయటకు కక్కినట్లుగా ఉంది. దీని వెనుక కారణాలను నిగ్గు తేల్చేందుకు ముగ్గురు సీనియర్ అధికారులతో ఉన్నతస్థాయి కమిటీని వేశారు. వారు ఈరోజే విశాఖ వచ్చి కార్మికులతో మాట్లాడి నివేదిక సమర్పిస్తారు. నివేదిక ఆధారంగా కఠిన చర్యలు ఉంటాయి" అని వివరించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో జరిగిన ఓ సంఘటనను లోకేష్ ఉద్వేగంగా పంచుకున్నారు. "గాయపడిన శ్రీనివాస్ అనే కార్మికుడిని పరామర్శిస్తే, ఆయన తన ఆరోగ్యం గురించి కాకుండా 'అయ్యా, మమ్మల్ని కాదు, దయచేసి విశాఖ ఉక్కును కాపాడండి. లక్షలాది కుటుంబాలు దీనిపై ఆధారపడి ఉన్నాయి' అని వేడుకున్నాడు. ఆ మాటలు కార్మికులకు ఫ్యాక్టరీతో ఉన్న అనుబంధాన్ని తెలియజేశాయి. ఆయన మాటలు నన్ను కదిలించాయి" అని అన్నారు.గతంలో వాజ్‌పేయి, చంద్రబాబు హయాంలో రూ.15 వేల కోట్ల ప్యాకేజీతో ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకున్నామని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా కార్మికుల కుటుంబాలకు అదే విధంగా ఎన్డీయే ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఉత్తరాంధ్రకు రానున్న భారీ పెట్టుబడుల నేపథ్యంలో నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, యువతకు శిక్షణ ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని లోకేష్ హామీ ఇచ్చారు.

# ఢిల్లీ హోటల్ అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 8 మంది మృతి

ఢిల్లీలో ఇటీవల జరిగిన ఘోర అగ్నిప్రమాద విషాదంలో మరో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో తన కుటుంబ సభ్యులు ఎనిమిది మందిని కోల్పోయిన 80 ఏళ్ల రాధే శ్యామ్ అగర్వాల్, ఆ చేదు నిజం తెలియకుండానే మంగళవారం కన్నుమూశారు. దీంతో గురుగ్రామ్‌కు చెందిన అగర్వాల్ కుటుంబం మొత్తం తుడిచిపెట్టుకుపోయింది.

శ్వాసకోశ వ్యాధితో బాధపడుతున్న రాధే శ్యామ్ అగర్వాల్ ఢిల్లీలోని సాకేత్ మాక్స్ ఆసుపత్రి ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ఆయన్ను చూసుకునేందుకు గురుగ్రామ్‌లో నివసించే ఆయన కుమారుడు వివేక్ అగర్వాల్, కోడలు, మనవరాళ్లతో సహా మొత్తం ఎనిమిది మంది కుటుంబ సభ్యులు ఢిల్లీకి వచ్చారు. వీరంతా ఆసుపత్రికి సమీపంలోని మాల్వియా నగర్‌లో ఉన్న 'ఫ్లరిష్ స్టే' అనే హోటల్‌లో బస చేశారు.

జూన్ 3న ఉదయం 8:30 గంటల సమయంలో ఆ హోటల్‌లోని వంటగదిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో వివేక్ అగర్వాల్ కుటుంబ సభ్యులు ఎనిమిది మందితో పాటు మొత్తం 21 మంది ప్రాణాలు కోల్పోయారు. తన కుటుంబానికి ఇంతటి ఘోరం జరిగిందన్న విషయం తెలియని రాధే శ్యామ్, తన వాళ్లెవరూ పలకరించడానికి రావడం లేదని ఆసుపత్రి సిబ్బందిని నిరంతరం ఆరా తీస్తుండేవారు. చివరకు ఆయన కూడా చికిత్స పొందుతూ మృతి చెందడంతో, ఆ కుటుంబంలో ఒక్కరు కూడా మిగలకుండా పోవడం తీవ్ర విషాదాన్ని నింపింది.

ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు, హోటల్ యజమాని లవకేశ్ బజాజ్, వంట మనిషి కేశవ్ నేగిని అరెస్ట్ చేశారు. భవన నిర్మాణం, అగ్నిమాపక భద్రతా నిబంధనల్లో తీవ్ర లోపాలు ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ దుర్ఘటనతో గురుగ్రామ్‌లోని అగర్వాల్ కుటుంబ నివాసం మూగబోయింది.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కుట్రల వల్లే ప్రమాదాలు

విశాఖ స్టీల్ ప్లాంట్ ఘోర ప్రమాదంలో గాయపడి కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను వైసీపీ నేతలు బొత్స సత్యనారాయణ, కురసాల కన్నబాబు, కేకే రాజులతో కూడిన బృందం పరామర్శించింది. అనంతరం మీడియాతో బొత్స మాట్లాడుతూ... ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు చనిపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. బాధితులు కోరుతున్న పరిహారం గొంతెమ్మ కోరిక కాదని, ప్రభుత్వం వారి డిమాండ్లను తక్షణమే అంగీకరించాలని చెప్పారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి స్టీల్‌ప్లాంట్‌ను తమ తాబేదార్లకు కట్టబెట్టేందుకు, ప్రైవేటీకరణ చేసేందుకే కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. ఈ కుట్రల వల్లే ప్లాంట్‌లో వరుస ప్రమాదాలు జరుగుతూ కార్మికుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని ఆరోపించారు.

స్టీల్ ప్లాంట్ నుంచి సమర్థులైన, అనుభవజ్ఞులైన అధికారులను దొడ్డిదారిన బదిలీ చేయడం వల్లే ఈ భారీ ప్రమాదం చోటుచేసుకుందని బొత్స విమర్శించారు. ఇప్పటికే దాదాపు 10 వేల మంది శాశ్వత, కాంట్రాక్ట్ ఉద్యోగులను అన్యాయంగా తొలగించారని, ఇకనైనా బలవంతపు వీఆర్ఎస్ చర్యలను ఆపాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు 'ఎల్జీ పాలిమర్స్' తరహాలో కోటి రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని, ఈ విషయంలో వైసీపీ రాజీలేని పోరాటం చేస్తుందని తేల్చి చెప్పారు. అలాగే, బాధితులను పరామర్శించేందుకు జగన్ రేపు విశాఖలో పర్యటిస్తారని వెల్లడించారు.

# బాణసంచా గోదాంలో భారీ పేలుడు.. ఏడుగురు కార్మికులు సజీవ దహనం

మొదటి పేజీ తరువాయి

అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను హుటాహుటిన దగ్గర్లోని ఆసుపత్రులకు తరలించారు. జైపూర్‌లోని తలాయ్ కాలనీలో అక్రమంగా బాణసంచా నిల్వ ఉంచిన ఓ ఇంట్లో ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు వెల్లడించారు. భారీ పేలుడు తర్వాత మంటలు వేగంగా వ్యాపించడంతో పలువురు కార్మికులు లోపల చిక్కుకుపోయారని తెలిపారు. ఏడుగురూ కాలిన గాయాలతో మరణించారని జైపూర్ ఏసీపీ వినోద్ శర్మ ధృవీకరించారు.

వీరిలో ఐదుగురు ఎస్ఎంఎస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించగా.. ఒకరు అప్పటికే మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. మరొకరు ప్రైవేట్ ఆసుపత్రిలో మరణించారు. మృతులను సమీర్, ఆబిద్, నాసిర్, అబ్దుల్ వాహిద్, బిలాల్‌గా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిల్వ ఉంచిన అత్యంత మండే స్వభావం గల పదార్థం పేలుడుకు కారణమై ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేశారు. పేలుడు తర్వాత భారీగా ఎగసిపడుతోన్న మంటల నుంచి తప్పించుకోవడానికి కార్మికులు పరుగులు తీయడంతో అక్కడ భయానక వాతావరణం నెలకొందని ప్రత్యక్ష సాక్షులు వివరించారు. అగ్నిమాపక సిబ్బంది రాకముందే స్థానికులు సహాయక చర్యలు చేపట్టి లోపల చిక్కుకున్న పలువురిని బయటకు తీశారు. కాగా, ఈ ఘటనపై రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ, మాజీ సీఎం అశోక్ గ్లెహాట్ సంతాపం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ భూములకు నకిలీ పట్టాల సృష్టిపై హైకోర్టు ఆగ్రహం

- మొదటి పేజీ తరువాయి

విధించింది. నకిలీ పట్టాల వ్యవహారంలో రెవెన్యూ అధికారుల పాత్రపైనా సీఐడీ దర్యాప్తునకు ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది.ఈ వ్యవహారంపై ఐపీఎస్ అధికారి నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేయాలని డీజీపీని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. నాలుగు వారాల్లోగా నివేదిక సమర్పించాలని జస్టిస్ నగేశ్ భీమపాక ఆదేశాలు ఇచ్చారు. గతంలో టీజీఐఐసీ ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ ఇట్టిగా ప్రాపర్టీస్ అనే సంస్థ హైకోర్టులో సవాల్ చేసింది. ఖానామెట్‌లో 15 ఎకరాలను కొనుగోలు చేశామని పిటిషన్ వేసింది. అయితే, ఖానామెట్‌లో ఈ భూమిని 1997లోనే టీజీఐఐసీకి ప్రభుత్వం కేటాయించడం గమనార్హం.

# వృద్ధి రేటు పెంపుపై సీఎం చంద్రబాబు ఫోకస్..

- మొదటి పేజీ తరువాయి

పర్యవేక్షించేందుకు ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేయాలనే ఆలోచనను కూడా పంచుకున్నారు.

2047 స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా డేటా ఆధారిత పాలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. అమరావతి, పోలవరం, పోర్టులు, ఎయిర్‌పోర్టుల వంటి కీలక ప్రాజెక్టులతో ఆర్థిక వ్యవస్థకు 'మల్టిప్లైయర్ ఎఫెక్ట్' తీసుకురావాలని సూచించారు. కేపీఐలు మెరుగ్గా ఉంటేనే రాష్ట్ర వృద్ధి రేటు పెరుగుతుందని, ప్రతి రంగంలోనూ గ్రాస్ వాల్యూ అడిషన్ (జీవీఏ) పెంపుపై శ్రద్ధ పెట్టాలని ముఖ్యమంత్రి అన్నారు.

# నేడు విశాఖ వెలుతున్న జగన్..

- మొదటి పేజీ తరువాయి

ఆదేశించారు. మృతుల కుటుంబాలకు తన గాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు పార్టీ శ్రేణులు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. నిన్న సాయంత్రం స్టీల్‌ప్లాంట్‌లో ఒక పెద్ద పేలుడు సంభవించింది. 150 టన్నుల లాడిల్ నుండి కరిగిన ఉక్కు ఒక్కసారిగా కిందపడటంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా... మరో ఆరుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం వారు నగరంలోని వివిధ ఆసుపత్రుల్లో అత్యవసర చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం.

# హైదరాబాద్ లో భారీ వర్షం... పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

- మొదటి పేజీ తరువాయి

జిల్లాలకు భారత వాతావరణ శాఖ 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. రానున్న రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనాల ప్రకారం, మంగళవారం రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బుధవారం కూడా వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో ఇదే తరహా వాతావరణం కొనసాగనుంది. వర్షాలతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని అధికారులు తెలిపారు. నైరుతి రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశిస్తున్న తరుణంలో ఈ వర్షాలు కురుస్తున్నాయి. ఇవి వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగిస్తున్నప్పటికీ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల నివాసితులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

### హైదరాబాద్‌లో భారీ వర్షం

గత కొన్ని రోజులుగా తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడుతున్న భాగ్యనగరవాసులకు మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం ఉపశమనం కలిగించింది. ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన కుండపోత వాన కారణంగా నగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, మియాపూర్, హైటెక్ సిటీ, చందానగర్, ముషీరాబాద్, లక్డీకాపూల్, సరూర్‌నగర్, కోఠి, అబిడ్స్, బషీర్‌బాగ్, ట్యాంక్ బండ్, నారాయణగూడ, హిమాయత్‌నగర్, బాగ్ లింగంపల్లి, రాంనగర్ సహా అనేక ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లపై నీరు నిలిచిపోయి, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ఈదురు గాలుల ధాటికి రాంనగర్ వీఎస్టీ రోడ్డు, హైదర్‌గూడ తదితర ప్రాంతాల్లో చెట్లు నేలకూలడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ముషీరాబాద్‌తో పాటు నగరంలోని పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# వైసీపీ 'శవ రాజకీయాలు' చేస్తోంది

- మొదటి పేజీ తరువాయి

అందించడంపైనే ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఈ ఘటనను పర్యవేక్షిస్తున్నారని నారాయణ పేర్కొన్నారు. అయితే, ఈ విషాదాన్ని ఆసరాగా చేసుకుని వైసీపీ దారుణమైన శవ రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. ప్రజలను రెచ్చగొట్టే రాజకీయాలు మానుకోవాలని హితవు పలికిన ఆయన, 2029 ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు మళ్లీ తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇక గ్రీవెన్స్ సెల్‌కు వచ్చిన 56 ఫిర్యాదుల్లో 60 శాతానికి పైగా రెవెన్యూ సమస్యలే ఉన్నాయని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకల వల్లే ప్రజలు నేటికీ ఇబ్బందులు పడుతున్నారని, వీటి పరిష్కారానికి మంత్రుల కమిటీ పనిచేస్తోందని తెలిపారు. సీఎం చంద్రబాబు వారానికోసారి దీనిపై సమీక్ష నిర్వహిస్తున్నారని, వచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించినట్లు పేర్కొన్నారు.

# తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్య సభ నామినేషన్ తిరస్కరణ

- మొదటి పేజీ తరువాయి

ఏకగ్రీవమైంది.కాగా, మధ్యప్రదేశ్‌లో మూడు రాజ్య సభ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఆ రాష్ట్ర అసెంబ్లీలోని బలాబలాల ప్రకారం రెండు స్థానాలను బీజేపీ సునాయాసంగా కైవసం చేసుకోనుండగా.. ఒక స్థానం కాంగ్రెస్?కు దక్కే అవకాశం ఉంది. ఈ మూడో సీటు కోసం కాంగ్రెస్ తరుపున మీనాక్షి నటరాజన్ నామినేషన్ దాఖలు చేశారు. అయితే, హైదరాబాద్?లో నమోదైన క్రిమినల్ కేసు వివరాలు, ఆస్తులు, బ్యాంక్ లావాదేవీల వివరాలను ఉద్దేశపూర్వకంగానే మీనాక్షి నటరాజన్ నామినేషన్ పత్రాల్లో దాచిపెట్టారని బీజేపీ అభ్యర్థి ఈసీకి ఫిర్యాదు చేశారు.

ఈ ఫిర్యాదును పరిశీలించిన రిటర్నింగ్ ఆఫీసర్ మీనాక్షి నటరాజన్ నామినేషన్?ను రిజెక్ట్ చేశారు. మీనాక్షి నటరాజన్ నామినేషన్ పరిశీలన ప్రక్రియలో తిరస్కరణకు గురి కావడంతో మధ్యప్రదేశ్?లోని మూడవ రాజ్యసభ స్థానానికి కూడా పోటీ ముగిసింది. బీజేపీ అభ్యర్థి ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఈసీ ప్రకటించింది. నామినేషన్ తిరస్కరణపై న్యాయపరంగా పోరాటం చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది.

# పేరుకే ప్రత్యేకాధికారుల పాలన గ్రామాల వైపు కన్నెత్తి చూడని వైనం

**వేధిస్తున్న సమస్యలు ఇబ్బందులు పడుతున్న ప్రజలు**



**సీతానగరం, పెన్ పవర్, 09:జూన్ :**పంచాయతీలలో రెండు నెలల క్రితం సర్పంచుల పాలన ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది వారు పంచాయతీల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు దీంతో గ్రామాల్లో సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. పారిశుధ్యం అటకెక్కింది. వాటర్ ట్యాంకులు క్లోరినేషన్ చేయడం లేదు. చేతి పంపులు మరమ్మతులకునోచడం లేదు సీతానగరం మండలంలోని రాపాక గ్రామ పంచాయతీ పరిధిలోని ఇప్పటికీశ్రీరామ నగరం గ్రామ ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. 21 గ్రామపంచాయతీకార్యదర్శులు సమస్యలను పట్టించుకోవడంలేదని కొన్ని గ్రామాల్లో వీధిలైట్లు వెలగడం లేదని. మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రత్యేకాధికారులు స్పందించి గ్రామాల్లో సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పెన్ పవర్

పోలవరం - ఏలూరు

తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# అమరవీరుల త్యాగాలు మరవలేనివి: చోడి ప్రదీప్ కుమార్ దొర

**బిర్సా ముండా స్ఫూర్తితో హక్కుల సాధన ఉద్యమాలు ఉధృతం చేస్తాం**



**గంగవరం, పెన్ పవర్, జూన్ 9:** దేశ స్వాతంత్ర్యం, గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరవలేనివని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర అన్నారు. బిర్సా ముండా ఆశయ సాధన కోసం, ఆదివాసీల హక్కుల రక్షణ కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.పోలవరం జిల్లా గంగవరం మండల కేంద్రంలో మంగళవారం ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివాసీ జననాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా చోడి ప్రదీప్ కుమార్ దొర మాట్లాడుతూ, జల్-జంగిల్-జమీన్ (నీరు, అడవి, భూమి) హక్కుల కోసం బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు బిర్సా ముండా అని కొనియాడారు. ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని నేటి తరం ఆదివాసీలు తమ రాజ్యాంగబద్ధ హక్కుల సాధన కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ చట్టాల అమలులో జరుగుతున్న అన్యాయాలపై గళమెత్తాల్సిన అవసరం ఉందన్నారు.బుధవారం గంగవరం మండల కేంద్రంలోని బిర్సా ముండా ప్రాంగణంలో నిర్వహించనున్న ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఉమ్మడి జిల్లాల నుంచి ఆదివాసీ ప్రజలు, యువత, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో కంగాల అబ్బాయి దొర, చోడి ఏడుకొండలు, కలముల ప్రసాద్ దొర, పరదా శివరామకృష్ణతో పాటు గిరిజన యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో అంగన్వాడీ గ్రాడ్యుయేషన్ డే



**గంగవరం, పెన్ పవర్, జూన్ 9:** గంగవరం మండలం లక్కొండ గ్రామ పంచాయతీ పరిధిలోని గొరగుమ్మి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ కె.వి.వి. రాఘవమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెసా అధ్యక్షుడు ఓండ్రోపు శివశంకర్ రెడ్డి, కార్యదర్శి రాజారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ, పిల్లలు పుట్టిన నాటి నుంచి ఆరేళ్ల వయస్సు వరకు అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారంతో పాటు ఆటపాటలు, క్రమశిక్షణతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్నారని తెలిపారు. తద్వారా పిల్లలను ప్రధాన పాఠశాలల్లో క్రమబద్ధమైన విద్యాభ్యాసానికి సన్నద్ధం చేస్తున్నారని పేర్కొన్నారు.గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని తల్లిదండ్రుల సమక్షంలో పండుగ వాతావరణంలో నిర్వహించడం ద్వారా చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని అన్నారు. గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకుని పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పౌష్టికాహార పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కె.వి.వి. రాఘవమ్మ, ఆయా లలిత కుమారి, పెసా అధ్యక్షుడు ఓండ్రోపు శివశంకర్ రెడ్డి, కార్యదర్శి రాజారెడ్డి, వెలుగు బుక్‌కీపర్ కృష్ణకుమారి, తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గొడ్లగూడెంలో సంకల్పం 2.0 అవగాహన సమావేశం




**చింతూరు, పెన్ పవర్, జూన్ 9:** పోలవరం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు సంకల్పం 2.0 కార్యక్రమంలో భాగంగా చింతూరు మండలం చదలవాడ పంచాయతీ పరిధిలోని గొడ్లగూడెం గ్రామంలో మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంట్ బి. హేమంత్, ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్థులకు పలు సామాజిక, భద్రతా అంశాలపై అవగాహన కల్పించారు. గంజాయి సహా ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, యువత భవిష్యత్తుపై వాటి ప్రభావం గురించి వివరించారు. అలాగే రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మహిళల భద్రత, రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు సైబర్ నేరాల నుండి రక్షణ పొందేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, ఆన్‌లైన్ లావాదేవీల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ఎటువంటి మోసపూరిత ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని, చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది గ్రామస్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ చి. గోపాలకృష్ణ, మోతుగూడెం ఎస్ఐ అబ్దుల్ నస్సిర్ హుసైన్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జడేరు అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే





**గంగవరం, పెన్ పవర్, జూన్ 9:** గంగవరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని గంగవరం సెక్టార్ జడేరు గ్రామ అంగన్వాడీ కేంద్రంలో ఆరేళ్లు పూర్తిచేసుకున్న చిన్నారులకు మంగళవారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు అంగన్వాడీ కేంద్రంలో నేర్చుకున్న ఆటలు, పాటలు, పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించిన అంశాలను తల్లిదండ్రులు, గ్రామ పెద్దల సమక్షంలో ప్రదర్శించారు. చిన్నారుల ప్రతిభను చూసిన తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.ప్రత్యేక దుస్తులు, ఆకర్షణీయమైన అలంకరణతో చిన్నారులు అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాల పనితీరు, చిన్నారుల అభివృద్ధికి అందిస్తున్న సేవల గురించి తల్లిదండ్రులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ కే. కుమారి, అంగన్వాడీ కార్యకర్తలు బి. నిర్మల, డి. వెంకయమ్మ, కె. బుల్లెమ్మ, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. చిన్నారుల విద్యాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వారు పేర్కొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి




**సీపీఎం రాస్తారోకో**

**చింతూరు, పెన్ పవర్, జూన్ 9:**పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం చింతూరు కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సీసం సురేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ధరల నియంత్రణ చేపడతామని హామీ ఇచ్చి, ప్రస్తుతం ప్రజలపై భారాలు మోపుతోందని విమర్శించారు. గత 12 ఏళ్లలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నుల రూపంలో ప్రజలపై అదనపు భారం వేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలోని కూటమి పార్టీలైన తెలుగుదేశం, జనసేన కూడా బీజేపీకి మద్దతుగా నిలిచి ప్రజలపై భారాలు మోపుతున్నాయని విమర్శించారు. రానున్న రోజుల్లో ప్రజలు ఈ పార్టీలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పోడియం లక్ష్మణ్, కారం సుబ్బారావు, కూర భీమయ్య, పల్లపు పెద్ద రాములు, తేపల్లె లక్ష్మయ్య, మడకం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




# సెప్టెంబర్ 10 నుండి విశాఖపట్నంలో 41వ ఐఏటీఓ సదస్సు

**రాష్ట్ర పర్యాటక శాఖల మధ్య ఐఏటీఓ ఒప్పందం**



**రాజమహేంద్రవరం , పెన్ పవర్ జూన్ 9:**ఆంధ్రప్రదేశ్ ను పర్యాటక గమ్యస్థాన మార్కెటింగ్‌కు పెద్ద ప్రోత్సాహంగా సెప్టెంబర్ 10 నుండి 12 వరకు విశాఖపట్నంలో 41వ ఐఏటీఓ వార్షిక సదస్సును నిర్వహించడానికి ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ (ఏపీటీఏ) ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్ (ఐఏటీఓ) మంగళవారం అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకున్నాయి.

ఈ ఎంఓయూపై ఎ.ఎ.ఎల్. సంతకం చేశారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రాధికార సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పద్మావతి, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్ అధ్యక్షులు రవి గోసాయి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పర్యాటక, సంస్కృతి సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ, ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రాధికార సంస్థ, పర్యాటక అభివృద్ధి సంస్థ ఉన్నతాధికారులు పర్యాటక, ఆతిథ్య పరిశ్రమల ప్రతినిధుల సమక్షంలో ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు.ఐ ఈ టీ ఏ అధ్యక్షులు రవి గోసాయి నేతృత్వంలో జరిగిన ప్రతినిధి బృందంలో ఉపాధ్యక్షులు సంజయ్ రజ్దాన్; కార్యదర్శి సునీల్ మిశ్రా, పూర్వ అధ్యక్షులు రాజీవ్ మెహ్రా, సంఘం ఉన్నత కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

తమ ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా, ఐఏటీఓ ప్రతినిధి బృందం ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు తో భేటీ అయ్యి, 41వ ఐఏటీఓ వార్షిక సదస్సు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాల్సిందిగా అధికారికంగా ఆహ్వానించింది.

ఈ సమావేశంలో, ఆంధ్రప్రదేశ్ అపారమైన పర్యాటక సామర్థ్యంపైనా, భారతదేశంలో రాష్ట్రాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా నిలబెట్టడానికి ఈ సదస్సు కల్పించే అవకాశాలపైనా ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి తో విస్తృతంగా చర్చించింది. సదస్సును విజయవంతంగా నిర్వహించడానికి ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖతో భాగస్వామ్యం కావడానికి వివరించింది.ఐఏటీఓ ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మధ్య ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని గౌరవ ముఖ్యమంత్రి అభినందించారు. దేశవ్యాప్తంగా పర్యాటక కేంద్రాలను ప్రోత్సహించడంలో ఐఏటీఓ చేసిన కృషిని గుర్తించారు. 41వ ఐఏటీఓ వార్షిక సదస్సుకు విశాఖపట్నాన్ని ఆతిథ్య నగరంగా ఎంపిక చేయడంలో అసోసియేషన్ చేసిన కృషిని ఆయన ప్రశంసించారు ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోని ప్రముఖ పర్యాటక కేంద్రాలలో ఒకటిగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ దార్శనికతను నొక్కి చెప్పారు

# కాలుష్య రహిత పుష్కరాలకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలి

- కేంద్ర పథకాల్లోని నిధులనే వేగంగా మంజూరు చేయాలి
- మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు విజ్ఞప్తి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్జూన్ 9:**గోదావరి నదిని కాలుష్య రహితంగా మార్చేందుకు, భక్తులు పరిశుభ్రమైన పుష్కర స్నానాలు ఆచరించేందుకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సత్వరమే నిధులు విడుదల చేసి సహకరించాలని ఎమ్మెల్సీ సోము వీర్రాజు విజ్ఞప్తి చేశారు. స్థానిక బిజెపి కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఇటీవల గోదావరి కాలుష్యంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిశిత పరిశీలన, సమీక్ష అనంతరం సంబంధిత ప్రభుత్వ శాఖల్లో కదలిక రావడం అభినందనీయమన్నారు. ఈ క్రమంలోనే పేపర్ మిల్లుకు, కార్పొరేషన్ కు షోకాజ్ నోటీసులు జారీ చేశారన్నారు. గోదావరి నది కాలుష్యాన్ని పూర్తిస్థాయిలో నివారించేందుకు రూ .1600 కోట్ల రూపాయలతో సమగ్ర ప్రణాళిక
సిద్ధమైందన్నారు. మొదటి దశలో నదీ కాలుష్య నివారణకు రూ. 416 కోట్లు నిధులు మంజూరు కాగా, తొలి విడతగా రూ .95 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని వాటితో ఆవ ప్రాంతంలో ఎస్ టి పి ప్లాంట్ నిర్మాణం జరుగుతుందన్నారు. మిగతా రూ.320 కోట్ల రూపాయలను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సత్వరమే విడుదల చేయాలని కాలుష్య రహిత పుష్కర పనులు ప్రారంభం కావలసిందన్నారు. గోదావరి నది పరివాహక జిల్లాల్లోని 294 గ్రామాల్లోనూ కాలుష్య రహిత పనులు చేపట్టాల్సిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన సాస్కి లో రాష్ట్రానికి రావలసిన 2000 కోట్లను, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రూ 10,000 కోట్ల రూపాయలను, పూర్వో దయ పథకంలో రావలసిన రూ.13,000 కోట్ల నిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కేంద్రం నుంచి రాబట్టుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేయాలన్నారు. పవన్ కళ్యాణ్ తన మంత్రిత్వ శాఖ నుంచి గోదావరి నది కాలుష్య నివారణకు రూ .100 కోట్ల రూపాయలు కేటాయించడం అభినందనీయమన్నారు.

ఆహార సలహా మండలి కమిటీలు ఏర్పాటు...

స్వచ్ఛమైన ఆహార పదార్థాలను విక్రయించడంలో, ఆహార ఉత్పత్తుల సక్రమ రవాణా అమ్మకాలు, పర్యవేక్షణ కోసం పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో గ్రామ ,మండల జిల్లా ఆహార సలహా మండల, జిల్లా కమిటీలను ఏర్పాటు చేశామని తెలిపారు.

కేంద్రంలో ఎక్కువ కాలం ఎన్నికైన ప్రధానిగా మోడీ...

కేంద్రంలో ఎన్నికైన ప్రధానమంత్రిగా 12 సంవత్సరాలు పాటు కొనసాగిన ప్రధానిగా మోడీ ఖ్యాతి సాధించారన్నారు. ఈ సందర్భంగా ఈనెల 11వ తేదీ నుంచి 18 వరకు మండల, జిల్లా స్థాయిలో బిజెపి క్యాడర్ ప్రజలతో మమేకమై ఆలయాల్లో పూజలు చేయడం, మొక్కలు నాటడం, సేంద్రియ వ్యవసాయ పద్ధతుల పైన కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం అవగాహన కార్యక్రమలు చేపడతామన్నారు. బీజేపీ నాయకులు పిక్కి నాగేంద్ర, ఎనుమల రంగబాబు, అడబాల రామకృష్ణ, చిన్నారాయణ కాలేపు ఆదినారాయణ బాల సుబ్రహ్మణ్య సింగ్ తదితరులు పాల్గొన్నారు

# పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ఎరువుల ధరలు తగ్గించాలని నిరసన




**ఎటపాక పెన్ పవర్, జూన్9 :**పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని , యూరియా పై నియంత్రణ ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ , ఏ ఐ కే ఎస్ ఆధ్వర్యంలో ఎటపాక మండలం జిన్నగట్టు గ్రామంలో మంగళ వారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కందుకూరి స్వర్ణ (శైలజ) మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో రవాణా ఖర్చులు అధికమై సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందన్నారు. అలాగే ఎరువుల ధరలు పెరగడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతులు, కూలీలు, మధ్యతరగతి ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ధరలను వెంటనే తగ్గించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నాయకులు, మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు సీపీఐ సీనియర్ నాయకులు వల్లభనేని సత్యనారాయణ, మాజీ సర్పంచ్ భద్రమ్మ, సున్నం శ్రీను, గడ్డం వెంకటేశ్వర్లు, రవి, లక్ష్మి, అన్నపూర్ణ, సింగరాజు, చిన్నక్క, వీరమ్మ, కాంతమ్మ,కార్యకర్తలు, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# సివిల్ ఎస్సైగా ఆంజనేయ స్వామి




**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,జూన్ 9;** సివిల్ ఎస్సైగా ఉలవల ఆంజనేయస్వామి నియమింపబడ్డారు. 20 12 లో రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్గా ఎంపికై పోలీసు శాఖలో విధులు నిర్వహించేవారు. ప్రస్తుతం విజయవాడలో డీజీపీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ విడుదల చేసిన బదిలీలలో ఏలూరు రేంజ్ లో సివిల్ ఎస్సైగా ఉత్తర్వులు అందుకున్నారు. జీలుగుమిల్లి గ్రామానికి చెందిన ఉలవల ఆంజనేయస్వామికి గ్రామస్తులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# రెవిన్యూ సేవలలో నిర్లిప్తత ప్రదర్శించే అధికారులపై చర్యలు





- భూపరిపాలన శాఖ కమీషనర్ జయలక్ష్మి

**ఏలూరు, జూన్,9 పెన్ పవర్:** రెవిన్యూ సేవలు ప్రజలకు అందించే విషయంలో నిర్లిప్తత ప్రదర్శించే అధికారులపై చర్యలు తీసుకుంటానని రాష్ట్ర భూ పరిపాలన శాఖ ముఖ్య కమీషనర్ జి. జయలక్ష్మి అధికారులను హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో మంగళవారం రీ సర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, పిజిఆర్ఎస్ , 22 ఏ కేసుల పరిష్కారం, తదితర రెవిన్యూ అంశాల అమలు తీరుపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వితో కలిసి సిసిఎల్ఏ జయలక్ష్మి సమీక్షించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ జయలక్ష్మి మాట్లాడుతూ ప్రజల అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని,
జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేస్తా.పనితీరు మెరుగుపరచుకొని అధికారులను రివర్షన్ చేస్తానని హెచ్చరించారు. భూ రికార్డులు స్వచ్ఛీకరణ రీ సర్వే ప్రధాన ఉద్దేశ్యమని, రీ సర్వే లో ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించి ఎటువంటి పొరపాట్లు లేని భూ రికార్డులు రూపొందించాలన్నారు. ప్రజల 22ఏ భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. జిల్లా పరిపాలనలో రెవిన్యూ శాఖది ప్రత్యేక స్థానమని, గ్రామ స్థాయి వరకు ప్రజలతో సుపరిచయమైన శాఖని, అటువంటి రెవిన్యూ శాఖ పనితీరుపై ప్రజలలో సానుకూల దృక్పథం పెంచాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వ సిబ్బంది ప్రజలకు అందించే సేవలపై ప్రజల సంతృప్తి స్థాయిని రాష్ట్ర ప్రభుత్వం ఐవిఆర్ఎస్ సర్వే ద్వారా తెలుసుకుంటున్నదని, రెవిన్యూ సేవలలో ప్రజల సంతృప్తి స్థాయి కనీసం 80 శాతంగా ఉండాలని, ఈ సర్వే లో ప్రజలకు సేవలందించడంలో నిర్లక్ష్యంతో చివరి స్థానంలో నిలిచిన అధికారులు, సిబ్బంది చర్యలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఏలూరు జిల్లాలో రెవిన్యూ సేవలలో ఐవిఆర్ఎస్ సర్వే లో ఏప్రిల్ నెల కన్నా, మే నెలలో ప్రజల సంతృప్తి స్థాయి తక్కువగా నమోదైందని, తహసీల్దార్లు ఆఫీస్ లో కూర్చుని విధులు నిర్వర్తించడం కాదు. క్షేత్రస్థాయిలోకి వెళ్ళాలి.. ప్రజల సమస్యలపై అందిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి.. వారితో మర్యాదగా ప్రవర్తించి, వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జయలక్ష్మి తహసీల్దార్లను ఆదేశించారు. అధికారులు ప్రజలతో మమేకం అయితేనే అధికారులపట్ల సానుకూల దృక్పథం పెంపొందించుకుంటారన్నారు. రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రజలకు రెవిన్యూ సేవలందించడంలో వెనుకబడిఉన్న అధికారులు తమ పనితీరును మెరుగుపరచుకోవాలన్నారు. ఏలూరు జిల్లాలో తాను ఆకస్మికంగా తనిఖీలు చేస్తానని, విధులపట్ల ప్రతిభ కనపరచిన వారిని ప్రోత్సహిస్తానని, అదే సమయంలో ప్రజలకు మెరుగైన సేవలందించడంలో విఫలమై పనితీరు మెరుగుపరచుకొని తహసీల్దార్లను రివర్షన్ ఇస్తానని జయలక్ష్మి హెచ్చరించారు. జిల్లాలో ప్రతీ నెల ఒక మండలంలో ఒక గ్రామంలో రీ సర్వే అనంతరం సవరించిన పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వే కు సంబంధిత రైతులకు నోటీసులు అందించి, రైతు సమక్షంలో రీ సర్వే చేపట్టాలన్నారు. రీ సర్వే పై అందిన అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

కలెక్టర్ పనితీరు భేష్: జయలక్ష్మి గతంలో నిబంధనలకు విరుద్ధంగా వివాదాస్పద భూములను 22ఏ జాబితాలో నమోదు చేసిన భూములను 22ఏ జాబితా నుండి తొలగించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా జిల్లాలో ఇటీవల రెండుసార్లు మెగా 22ఏ పరిష్కార మేళాను నిర్వహించి వందలాది ఎకరాలను నిషేదిత భూముల జాబితా నుండి తొలగించారని, అంతే కాక కైకలూరు నియోజకవర్గంలో 300 మందికి పైగా రైతులకు సంబంధించిన 700 ఎకరాలకు పైగా భూములను నిషేదిత భూముల జాబితా నుండి తొలగించేందుకు కృషిచేసిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్విని సిసిఎల్ఏ జయలక్ష్మి ఈ సందర్భంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో రెవిన్యూ అధికారులు పనిచేయాలన్నారు. పిజిఆర్ఎస్ లో ప్రజల నుండి భూసమస్యలు, రెవిన్యూ, తదితర సమస్యలపై అందిన అర్జీలు నిర్ణీత సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో జిల్లాలో ఇటీవల రెండుసార్లు మెగా 22ఏ పరిష్కార మేళాను నిర్వహించి వెయ్యి ఎకరాలకు పైగా భూములను నిషేదిత భూముల జాబితా నుండి తొలగించామన్నారు. జిల్లాలో పట్టాదార్ పాస్ పుస్తకాలను నూరు శాతం పంపిణీ చేశామన్నారు.

రీసర్వే పనులను నిర్దేశించిన లక్ష్యాల మేర పూర్తిచేస్తున్నామన్నారు.

సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓలు లక్ష్మి ప్రసన్న, రమణ,సర్వే శాఖ డిడి అన్సారీ, తహసీల్దార్లు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

## వివక్షత ఉన్నంతవరకు దళితులకు రిజర్వేషన్లు ఉండాల్సిందే

- నేడు జస్టిస్ కె జి బాలకృష్ణన్ నుకలవనున్న ఆస్క్ బృందం




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 9**

భారత దేశ సమాజంలో అన్ని రంగాల్లో దళితుల పట్ల వివక్షత కొనసాగుతున్నంతకాలం రిజర్వేషన్లు కొనసాగాల్సిందేనని అంబేద్కర్ సేవా కేంద్రం (ఆస్క్) ఫౌండర్ చైర్మన్ గుబ్బల రాంబాబు
స్పష్టం చేశారు. రిజర్వేషన్లు ఇంకా ఎంతకాలం అంటున్నవారికి దేశంలో కుల వ్యవస్థను రద్దు చేస్తే దళితులకు రిజర్వేషన్లు అక్కరలేదన్నారు. స్థానిక స్వర్ణాంధ్ర సేవా సంస్థ కార్యాలయంలో మీడియా సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కోరుతూ బుధవారం న్యూఢిల్లీలో జస్టిస్ కేజీ బాలకృష్ణన్ కమిషన్ ను తమ ఆస్క్ బృందం కలుస్తుందని తెలిపారు. దేశంలో దళితుల పట్ల ఎన్ డి ఏ ప్రభుత్వం వివక్షత విధానాలను అనుసరిస్తుందని, దేశంలో ఐఐటి, ఐఏఎస్సి, మెడికల్ కాలేజీలు వంటి ఇతర ఉన్నత విద్య కోర్సుల్లో 13,500 మంది దళితులు వివక్షతను ఎదుర్కోలేక డ్రాప్ అవుట్స్ గా బయటకు వచ్చేసారని ఆవేదన చెందారు. దేశంలో దళితుల స్థితిగతులపై నియమించిన కేజీ బాలకృష్ణన్ కమిషన్ కేంద్రానికి నివేదిక ఇవ్వకముందే, సుప్రీంకోర్టు మతం మారితే దళితులకు ఎస్సీ హోదా, ప్రయోజనాలు రద్దు అవుతాయని తీర్పు ఇవ్వడం వెనుక కేంద్రం కుట్ర ఉందన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం దేశంలో సిక్కు, బౌద్ధ , హిందూ మతాల వారికి మత స్వేచ్ఛ ఉందని, క్రైస్తవ మతంలోకి మారిన
దళితులకు లేదనడం వివక్షత ఉందన్నారు. 2022 లో రంగనాథ మిశ్రా కమిషన్ దళితులకు రిజర్వేషన్లు ఉండాలని నివేదికలో తెలిపిందన్నారు. దేశంలో 30 కోట్ల మంది దళిత ,గిరిజనులు నేటికీ వివక్షత ఎదుర్కొంటు న్నారన్నారు. జనాభా ప్రాతిపదికన సామాజిక, రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలని , ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ 1989 చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. 1950 రాష్ట్రపతి ఆర్డర్ ను రద్దు చేయాలని, లేదా సవరించాలని, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆస్క్ నాయకులు ఉందుర్తి సుబ్బారావు, వల్లూరి రాజేష్, బుజ్జి ,చిన్ని లోవరాజు, ఉల్లం రవి, జయరాజు, చెక్క నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు తక్షణ వైద్య పరీక్షలు, ఉచిత మందులు అందించాలి

సీతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 9 :**పోలవరం జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి, ఆయా వ్యాధులకు అవసరమైన ఉచిత మందులు అందజేయాలని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ వైద్యాధికారులను ఆదేశించారు.

మంగళవారం రంపచోడవరం మండలం సీతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రక్త పరీక్ష కేంద్రం, ఔషధ పంపిణీ కేంద్రం, వార్డులు, ఆసుపత్రి ప్రాంగణం తదితర విభాగాలను పరిశీలించి సేవల తీరును సమీక్షించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల 9వ తేదీన నిర్వహిస్తున్న ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య పరీక్షలు అందించడంతో పాటు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు తక్షణమే రక్త పరీక్షలు, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స, మందులు అందించాలని ఆదేశించారు. మలేరియా వ్యాప్తి నివారణకు గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కేంద్రంలో పనిచేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది వివరాలు, ప్రతిరోజూ వచ్చే రోగుల సంఖ్యపై ఆరా తీశారు. సంబంధిత రికార్డులను పరిశీలించి సేవలపై సూచనలు చేశారు.గర్భిణీ స్త్రీల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసి, నెలలు నిండిన గర్భిణీలకు సురక్షిత ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రక్తహీనత నివారణకు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ తనిఖీలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. సరిత, వైద్యాధికారి డాక్టర్ కెవిన్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆహార భద్రత చట్టం అమలును జిల్లా కమిటీలు పర్యవేక్షించాలి

* ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, సోము వీర్రాజు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 9:**జాతీయ ఆహార భద్రత చట్టం--2013 ప్రకారం అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సభ్యులు పర్యవేక్షించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల అధికారి సమన్వ యకర్త గా వి. పార్వతీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ తొలి సమావేశానికి జేసీ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ ఆహార భద్రత చట్టం కింద అమలవుతున్న ప్రజా పంపిణీ వ్యవస్థ పారదర్శకంగా, కొనసాగేందుకు కమిటీ సభ్యులు నిర్వర్తించాలని కోరారు. . నాణ్యమైన ఆహార ధాన్యాలను సరసమైన ధరలకు అందుబాటులో ఉంచడం, ఆహార భద్రతతో ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డి ఎస్ వో వి పార్వతీ పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా విజిలెన్స్ కమిటీలు పర్యవేక్షణ నిర్వహించాలని తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ . కొన్ని దుకాణాల్లో తూనికలు, కొలతల నిబంధనలు పాటించకుండా విక్రయిస్తున్నారని, లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న సేవలు, పోషకాహార వివరాలతో సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.

జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు సలాది ఉదయభాస్కరరావు మాట్లాడుతూ నిల్వ ఉంచిన మాంసం విక్రయాలపై ఆహార భద్రత అధికారుల పర్యవేక్షణ మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు గొట్టిముక్కల అనంతరావు మాట్లాడుతూ రేషన్ కార్డుల విభజన (స్ప్లిట్) సమస్యల కారణంగా అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నాయని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో అందిస్తున్న ఆహార పదార్థాలను ప్రతి మూడు నెలలకు ఒకసారి ఫుడ్ సేఫ్టీ పరీక్షలకు పంపించాలని సూచించారు.సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వి పార్వతి, రాజమహేంద్రవరం మరియు కొవ్వూరు ఆర్డీవో లు ఆర్. శివ రాముడు, కె. ఆనంద్ రావు , జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి వడ్డి రఘురామ్ ఆధ్వర్యంలో వెన్నుపోటుకు రెండేళ్లు భాగంగా విస్తృత స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 09:**పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో చంద్రబాబు వెన్నుపోటు కు రెండేళ్లు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్డి రఘురామ్ నాయుడు ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు విస్తృత స్థాయి రౌండ్ టేబుల్ సమావేశాన్ని స్థానిక గమిని ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. తొలుత మెయిన్ రోడ్డుపై నల్ల బెలూన్ల గాల్లో ఎగరేసి నిరసన తెలిపారు. అనంతరం రౌండ్ టేబుల్ సమావేశంలో అధికారంలోకి వచ్చిన గత రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం పరిపాలన పూర్తిగా విఫలమైందని, వాటి వైఫల్యాలపై చర్చించారు. ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెండు ఏళ్ళ పాలనలో ప్రజలను మోసం చేసి వెన్నుపోటు పొడిచిందన్నారు. కూటమి ప్రభుత్వ నికి ఓట్లు వేసి ప్రజలు మోసపోయామని బాధపడుతున్నరన్నారు. ప్రజలకు నిజాలు తెలపని వెన్నుపోటు కు రెండేళ్లు నిరసన కార్యక్రమలు చెప్పట్టమన్నారు. కూటమి అరాచకాలు ను కార్యకర్తలు ద్వారా ప్రజలోకి తీసుకువెళతమన్నారు. కుక్కలు మొరుగుతాయి పట్టించుకోవద్దని, మన గమ్యం ముందు ఉందన్నారు. తాడేపల్లిగూడెం మట్టి మాఫియా అరాచకాలు రోజురోజుకి పెచ్చుమిరుతున్నాయని మండిపడ్డారు. తాడేపల్లిగూడెంలో జరుగుతున్న అవినీతి రాజకీయాలు కు ప్రజలే బుద్ధి చెపుతారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తున్నామన్నారు. ప్రజల కోసం, అక్క చెల్లమలు, రైతులు, యువత కోసం పోరాటం చేస్తామన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రజలు మీకూ అవకాశం ఇచ్చారు. ప్రజా పాలనా చేయండి అంతేకాని బురద చల్లే కార్యక్రమాలు చేయామకండని హితవు పలికారు. స్పోర్ట్స్ కోటా ద్వారా నిరుద్యోగులు కడుపు కొట్టారని, బ్రిడ్జ్ ఆటగాలేకే డీఎస్సీ పోస్టింగులు ఇచ్చారని, రాష్టం ఎక్కడికి పోతుంది అని ప్రజలు భయపడుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలు పై నిరంతరం వైస్సార్సీపీ పోరాటాలు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో నేటి నుంచి 14 వరకు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పర్యటన

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 9:**రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి జూన్ 10 నుంచి 14 వరకు తూర్పు గోదావరి జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమావేశాలు, తదితర కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

బుధవారం ఉదయం 9.30 గంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 12 సంవత్సరాల పాలన పూర్తయిన సందర్భంగా ఏవీ అప్పారావు జంక్షన్ సమీపంలోని రామాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. అనంతరం ఉదయం 10.30 గంటలకు వి.ఎల్.పురంలో నిర్మించనున్న ప్రతిష్ఠాత్మక మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం (ఎరీనా--2) శంకుస్థాపన లో పాల్గొంటారు.

అనంతరం ఉదయం 11.15 గంటలకు తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశానికి హాజరవుతారు.

జూన్ 11 (గురువారం) ఉదయం 8.30 గంటలకు మధురపూడి విమానాశ్రయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం వెదురుపాకలో గాడ్ కుటుంబాన్ని పరామర్శించి తమ సానుభూతిని తెలియ జేస్తారు.

జూన్ 12 (శుక్రవారం) స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల పాలనలో సాధించిన విజయాలు, దేశాభివృద్ధికి చేపట్టిన పనులపై మీడియా సమావేశంలో పాల్గొంటారు. అనంతరం కొవ్వూరులో విశిష్ట వ్యక్తులను కలిసి పలు అంశాలపై చర్చిస్తారు.

జూన్ 13 (శనివారం) చెరుకూరి గార్డెన్స్‌లో నిర్వహించే సమావేశం లో పాల్గొంటారు.జూన్ 14 (ఆదివారం) ఉదయం 10 గంటల నుంచి



మధ్యాహ్నం 1 గంట వరకు తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలు, వినతిపత్రాలను ఎంపీకి అందజేయవచ్చునని ఎంపీ కార్యాలయం మంగళవారం తెలియ జేయడం జరిగింది

02

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

శుభాకాంక్షలు యాడ్స్

కేవలం

యాడ్ 300/-

'పోస్టుకార్డు సైజు '

'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి

# ఏలూరులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు





* ప్రధాన డ్రైన్‌లలో వ్యర్థాల తొలగింపు
* పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే బడేటి చంటి

**ఏలూరు జూన్ 9 పెన్ పవర్ :**రానున్న వర్షాకాలంలో నగరంలో ఎక్కడా వర్షపు నీరు నిల్వ ఉండకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను వేగవంతం చేసినట్లు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. నగరాన్ని స్వచ్ఛ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రధాన డ్రైన్‌లలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాల తొలగింపు పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మంగళవారం 45వ డివిజన్‌లోని జాలిపూడి డ్రైన్‌తో పాటు 7వ డివిజన్ తూర్పువీధి గంగానమ్మ గుడి సమీపంలోని డ్రైనేజీల్లో సిల్ట్ తొలగింపు పనులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు.అనంతరం కార్పొరేషన్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.గత 20 రోజులుగా ప్రధాన కాలువలు, డ్రైన్‌లలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించే కార్యక్రమాన్ని మరింత ముమ్మరం చేశామని ఎమ్మెల్యే తెలిపారు. వర్షాకాలంలో నీటి నిల్వలు, దోమల సమస్యలు, పారిశుధ్య ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపడుతున్నామని చెప్పారు.

### ప్రజల సహకారం అవసరం

డ్రైన్‌లలో ప్లాస్టిక్ వ్యర్థాలు,చెత్తాచెదారం వేయడం వల్లే దుర్వాసనలు, పారిశుధ్య సమస్యలు ఏర్పడుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇంటింటికీ వచ్చే చెత్త సేకరణ సిబ్బందికి తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని, నగర పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నగర ప్రజలకు వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విభాగాల సమన్వయంతో చర్యలు కొనసాగుతున్నాయని, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన ఏలూరు నిర్మాణమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కార్పొరేటర్లు పారిశుధ్యవిభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుదేశంపార్టీ బృందంసుడిగాలి పర్యటన



**వి.ఆర్.పురం పెన్.పవర్.జూన్.9:**మండలంలోని బూరుగువాడ,బొడ్డుగుంపు,రామాపురం గ్రామాల్లో,నివసిస్తున్న,ప్రజలుసమస్యలు,తెలుసు కొనేందుకుమంగళవారం తెలుగుదేశంపార్టీ బృందం సుడిగాలి పర్య టన చేశారు.తెలుగుదేశంపార్టీ బృందం గిరిజనుల, సమస్యలను,రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే, మిరియాల శిరీషదేవి,కుచారవాణి ద్వారా తెలియజేశారు. మారుమూలగ్రామాల్లోపర్య టన చేసినతెలుగుదేశంపార్టీ బృందానికి,ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.ఆ గ్రామా ల్లో అభివృద్ధి,కార్యక్రమాలపై దృష్టి పెడతామని,మెరుగైన సౌకర్యాల కల్పనకై మాట్లా డతానని,ఎమ్మెల్యే,హామీ ఇ చ్చారు.ఈ సందర్భంగా టిడిపిపార్టీ మండలఅధ్యక్షులు మాట్లాడుతూ మాది మంచి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు తోడు గాఉండేది,తెలుగుదేశంపార్టీ,అంటూ కొని యాడారు.కౌంట ర్లు ఇవ్వడం మాపనికాదు,అభివృద్ధి చేసి చూపించడమే మాదేయం,అంటూ స్పష్టం చేశారు.ఈకా ర్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పాయం రామా రావు,యూనిట్ ఇంచార్జ్,బీరక సూర్య ప్రకాష్,రావు,బింగి విష్ణుమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

# యోగతో ఆరోగ్యవంతమైన సమాజం






* మారేడుమిల్లి అరణ్య ప్రాంతంలో యోగాంధ్రకు విశేష స్పందన
* జూన్ 21న రంపచోడవరంలో భారీగా అంతర్జాతీయ యోగా దినోత్సవం
* కలెక్టర్ దినేష్ కుమార్

**గంగవరం/ మారేడుమిల్లి, పెన్ పవర్, జూన్ 9:**ప్రతి వ్యక్తి ప్రతిరోజూ కనీసం 45 నిమిషాలు యోగా సాధన చేస్తే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతంగా ఉండవచ్చని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ పేర్కొన్నారు. యోగాంధ్ర--2026 కార్యక్రమంలో భాగంగా మంగళవారం మారేడుమిల్లి సమీపంలోని వుడ్స్ రిసార్ట్స్ ప్రాంగణంలో నిర్వహించిన యోగా సాధన కార్యక్రమాన్ని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్. బొజ్జిరెడ్డి, రంపచోడవరం ఎమ్మెల్యే, లెజిస్లేటివ్ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీష దేవి, జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత తదితరులతో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ యోగా భారతదేశానికి చెందిన అమూల్యమైన వారసత్వ సంపద అని, దాని విశిష్టతను ప్రపంచానికి చాటిచెప్పే క్రమంలో 2014లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఐక్యరాజ్యసమితిలో తీసుకున్న చొరవతో జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రపంచ దేశాలు జరుపు కుంటున్నాయని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు మేరకు యోగా ప్రయోజనాలను ప్రతి ఇంటికీ చేరవేసేందుకు 14 రోజులపాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఒత్తిడితో కూడిన ఆధునిక జీవనశైలిలో ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.

కొత్తగా ఏర్పడిన పోలవరం జిల్లాలో పర్యాటకాభివృద్ధికి అపార అవకాశాలు ఉన్నాయని, వాటిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని మారేడుమిల్లి వంటి ప్రకృతి అందాల మధ్య నిర్వహిస్తున్నామని కలెక్టర్ వివరించారు. గుడిసె, మారేడుమిల్లి, పరిసర ప్రాంతాల్లోని పర్యాటక కేంద్రములను యోగాంధ్ర ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు పరిచయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. జిల్లాలో ప్రతి పౌరుడికి కామన్ యోగా ప్రోటోకాల్‌పై శిక్షణ అందిస్తున్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.జూన్ 17న చింతూరు మండలం మోతుగూడెంలో, జూన్ 21న రంపచోడవరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని భారీ ఎత్తున నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్. బొజ్జిరెడ్డి మాట్లాడుతూ మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో యోగాంధ్ర నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. యోగా వల్ల ఆరోగ్య ప్రయోజనాలు అపారమని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వంటి నాయకులు కూడా నిత్య యోగా ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కూడా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశమని పేర్కొన్నారు. యోగా చేయడం వల్ల కుటుంబాలు ఆరోగ్యవంతంగా మారడంతో పాటు సమాజం కూడా ఆరోగ్యకరంగా రూపుదిద్దుకుంటుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ యోగా సాధన చేసి ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. పోలవరం జిల్లాలో ప్రతి వ్యక్తికి యోగా పట్ల అవగాహన కల్పించే బాధ్యత అందరిపైనా ఉందన్నారు.అనంతరం యోగా గురువులు కథల నారాయణరెడ్డి, కథల వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వివిధ యోగాసనాలను ప్రదర్శించి పాల్గొన్న వారితో సాధన చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి. అంబేద్కర్, ఆర్డీవో కె. స్వాతి, ఎస్డీపీఓ అష్రఫ్ అలీ, రాష్ట్ర మైనార్టీ కమిటీ సభ్యుడు షేక్ సుభాని, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రం లో "ఖేత్ బచావో అభియాన్" అవగాహన



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 09.**రైతు భరోసా కేంద్రం నందు మంగళవారం నాడు "ఖేత్ బచావో అభియాన్" అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సదస్సుకు పరిసర ప్రాంతాల నుండి రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విచ్చేసిన డా. ఇ. రేఖ, ఉద్యాన శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, వెంకటరామన్నగూడెం వారు భూసార సంరక్షణ, పచ్చిరొట్ట ఎరువులు, పంటల దిగుబడి పెంపొందించుకోవడానికి అవసరమైన పలు కీలక అంశాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. సమతుల్య ఎరువుల వినియోగం: రసాయన ఎరువులను మితిమీరి వాడకుండా, పంటలకు అవసరమైన మేరకే సమతుల్య పద్ధతిలో ఎలా ఉపయోగించాలో రైతులకు వివరించారు. భూసార పరీక్షల ప్రాధాన్యత: నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి భూసార పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని, పరీక్షల ఫలితాల ఆధారంగా మాత్రమే ఎరువులను వేసుకోవాలని శాస్త్రవేత్తలు సూచించారు.

డా. ఎ. దేవివరప్రసాద్ రెడ్డి - శాస్త్రవేత్త (ఫిషరీస్ మరియు వెటర్నరీ సైన్స్ ఇన్-ఛార్జ్), కృషి విజ్ఞాన కేంద్రం, వెంకటరామన్నగూడెం వారు "సమగ్ర వ్యవసాయ వ్యవస్థలు రైతులకు సుస్థిర ఆదాయాన్ని అందించే అత్యుత్తమ మార్గం. ఒకే భూమిపై వివిధ వ్యవసాయ కార్యకలాపాలను సమన్వయం చేయడం ద్వారా, రైతులు ప్రకృతి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవచ్చు. ఇది పర్యావరణ సంరక్షణకు కూడా దోహదపడుతుంది." సేంద్రీయ ఎరువుల వాడకం: భూమి ఉత్పాదకతను పెంచడానికి జీవ ఎరువులు, మరియు సేంద్రీయ ఎరువుల ప్రాముఖ్యతను మరియు వాటి వాడకం వల్ల కలిగే దీర్ఘకాలిక ప్రయోజనాలను రైతులకు సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హేమ , దీపిక మరియు భాను పాల్గొని, రైతులను సమీకరించారు. ఈ కార్యక్రమంలో రైతులు అడిగిన పలు సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు. ఆధునిక మరియు సేంద్రీయ పద్ధతులను పాటిస్తూ నేలను కాపాడుకుంటూ అధిక లాభాలు గడించాలని రైతులకు పిలుపునిచ్చారు.

# సీఎం హామీని నెరవేర్చిన ప్రభుత్వం



**పెన్ పవర్, ఉంగుటూరు, జూన్ 09:**గోపీనాథపట్నంలో డయాలసిస్ రోగి కుటుంబానికి రూ.8.56 లక్షల ఆర్థిక సాయం

ఉంగుటూరు మండలం గోపీనాథపట్నం గ్రామానికి చెందిన కిడ్నీ వ్యాధిగ్రస్తురాలు గుడ్ల నాగలక్ష్మి కుటుంబానికి గత ఏడాది ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చింది.

గత ఏడాది డిసెంబరు 1న ఉంగుటూరు నియోజకవర్గ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాగలక్ష్మి నివాసానికి వెళ్లి రూ.10 వేల పెన్షన్ అందజేసి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆమె వైద్య చికిత్స, కుటుంబ ఆర్థిక ఇబ్బందులు, ఇంటి మరమ్మత్తులు, అప్పుల భారం తదితర సమస్యలను తెలుసుకుని ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

ఆ హామీ అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే రూ.4,64,149 ఆర్థిక సహాయం అందజేసింది. సోమవారం సాయంత్రం ప్రభుత్వం తరఫున మరో రూ.2 లక్షలు మంజూరు చేసింది. అదనంగా ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు తన సొంత నిధుల నుంచి రూ.1,92,000 అందజేశారు.

దీంతో నాగలక్ష్మి కుటుంబానికి మొత్తం రూ.8,56,149 ఆర్థిక సాయం అందినట్లైంది. సీఎం ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయడంతో కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ధర్మరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు కూడా ప్రభుత్వం స్పందించిన తీరును అభినందించారు.

# ప్రజా వ్యతిరేక పాలనపై ప్రశ్నిస్తే నిర్బంధాలా ?

## 144 సెక్షన్ పేరుతో మాజీ ఎంపీ భరత్ గృహ నిర్బంధం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 9**

రాష్ట్ర ప్రభుత్వం తన రెండేళ్ల పాలనలో చేసిన వైఫల్యాలను ప్రజలకు తెలియజేసేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలను అడ్డుకునేందుకు అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తోందని మాజీ ఎంపీ, వైఎస్సార్సీపీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ తీవ్రంగా విమర్శించారు. మంగళవారం అధికార పార్టీ లోపాలను ప్రజలకు వివరించేందుకు 40 వార్డు లో మంగళవారం పార్టీ సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి భరత్ తో పాటు అతని అనుచరులు బయలుదేరుతుండగా మాజీ ఎంపీ ను ఆయన నివాసంలో పోలీసులు గృహనిర్బంధం చేశారు. ఆయనతో పాటు వైసీపీ నాయకులు కూడా నిర్బంధించారు. ఈ సందర్భంగా భరత్ మీడియాతో మాట్లాడుతూ నగరంలో పోలీసు నిర్బంధాలు, ఆంక్షలు వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆరోపించారు. శాంతి యుతంగా నిర్వహించాల్సిన రౌండ్ టేబుల్ సమావేశానికి అనుమతులు నిరాకరించడం, కమ్యూనిటీ హాల్‌కు తాళాలు వేయించడం, పార్టీ నాయకులను అడ్డుకోవడం వంటి చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని భరత్ రామ్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై నినదించే ప్రతిపక్ష హక్కును కాలరాస్తూ, 144 సెక్షన్‌ను రాజకీయ ఆయుధంగా ఉపయోగించడం దురదృష్టకర మన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేయడం తగదన్నారు.

ఒకవైపు అధికార పార్టీ వ్యక్తులు బహిరంగంగా గుమికూడి ఉద్రిక్తతలు సృష్టిస్తున్నప్పటికీ, వారిపై చర్యలు తీసుకోకుండా ప్రతిపక్ష నాయకులనే లక్ష్యంగా చేసుకోవడం పోలీసు వ్యవస్థ పై అనుమానాలు కలిగిస్తోందని భరత్ విమర్శించారు. పోలీసు శాఖ రాజ్యాంగబద్ధంగా వ్యవహ రించాల్సిన బాధ్యత కలిగి ఉందని చట్టబద్ధంగా పనిచేయాలని భరత్ రామ్ సూచించారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో మెరుగైన సీటీ స్కాన్, ఎంఆర్ఐ సేవలు



**త్వరలో అదనంగా 200 పడకల ఏర్పాటు**

**రోగుల సమస్యలపై ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 9** :కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి (జీజీహెచ్)ని సందర్శించిన ఆయన పలు విభాగాలను పరిశీలించి, రోగులు, బంధువులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కూటమి ప్రభుత్వంలో జీజీహెచ్‌లో వైద్య సేవల నాణ్యత గణనీయంగా పెరిగిందన్నారు. ప్రస్తుతం 1,800కు ఓ పి లు చేరుకోవడం ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో పెరిగిన విశ్వాసానికి నిదర్శనమన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్లలో ఓపీ సంఖ్య నాలుగు రెట్లు పెరిగిందన్నారు. , సిఎస్ఆర్ నిధులు, ప్రభుత్వ సహకారంతో మౌలిక సదుపాయాలను మెరుగుపరచమన్నారు. నాలుగైదు సంవత్సరాలుగా నిలిచిపోయిన నియామక ప్రక్రియలను పునరుద్ధరించి మొదటి నోటిఫికేషన్ లో 39 పోస్టులు, రెండో నోటిఫికేషన్ లో 60 పోస్టులు భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. మొత్తం 99 మంది సిబ్బందిని రెండు నెలల్లో నియమించే ప్రక్రియ పూర్తవుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న 580 పడకలు సరిపోని పరిస్థితిఉన్నందున, క్రిటికల్ కేర్ బ్లాక్‌ను త్వరలో ప్రారంభించి అదనంగా సుమారు 200 పడకలు అందుబాటులోకి తీసుకువస్తోందన్నారు. ఎంఆర్ఐ, సీటీ స్కాన్, ఎక్స్‌రే సేవల్లో సమస్యలను అధిగమించామని చెప్పారు. రూ.70 లక్షల వ్యయంతో అదనంగా ఒక ఎక్స్‌రే యంత్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల ఎక్స్‌రే నివేదికలు వేగంగా అందుతున్నాయని తెలిపారు. ఆసుపత్రిలో ఇంకా కొన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్, నాయకులు సలాది ఆనంద్, , కేబుల్ మురళి, ఆసుపత్రి కమిటీ సభ్యులు, ఆసుపత్రి అధికారులు, సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

# పీఆర్సీ కమీషనర్ ను నియమించి,ఐఆర్ ని తక్షణమే ప్రకటించాలి.

**✷ ఎపి జెఎసి చైర్మన్ రమేష్ కుమార్ పిలుపు**



**ఏలూరు జూన్9 పెన్ పవర్ :** పీఆర్సీ కమీషనర్ ను నియమించి,ఐఆర్ ని తక్షణమే ప్రకటించాలి. ఎపి జెఎసి చైర్మన్ రమేష్ కుమార్ పిలుపు నిచ్చారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఉద్యోగులు అందరు ఉద్యమానికి సిద్దము కావలన్నారు .ఎపి జెఎసి అమరావతి ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఉ ఉద్యమించండని పిలుపునిచ్చారు.డి ఎ, పి ఆర్ సి ఎస్ ఎల్ తదితర బకాయిలు, పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని,రిటైర్డ్ ఉద్యోగులకు గత ప్రభుత్వం తగ్గించిన అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ ను పునరుద్దరించాలన్నార.కేంద్ర ప్రభుత్వం మహిళా ఉద్యోగులకు ఇస్తున్న 2 సంవత్సరాల చైల్డ్ కేర్ లీవ్ ను రాష్ట్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగికి రావలసిన బకాయిలను పే స్లిప్ లో లో చూపించాలన్నారు. పొదుపు చర్యలలో భాగంగా ఉద్యోగులందరికి 5 రోజులు పనిదినాలు అమలుచేయాలని,సరెండర్ లీవ్ లు ఎప్పటికప్పుడు చెల్లించాలని, తదితర ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ మన హక్కుల సాధనకు మనమే ఉద్యమించాలి ... ఉద్యమానికి సిద్ధంగా ఉండండి అని కె. రమేష్ కుమార్, చైర్మన్, ఎపి జెఎసి అమరావతి, ఏలూరు జిల్లా, బి. రాంబాబు, జెనెరల్ సెక్రటరీ, ఎపి జెఎసి అమరావతి ఏలూరు జిల్లా నాయకులు తెలిపారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో మెరుగైన సీటీ స్కాన్, ఎంఆర్ఐ సేవలు



✷ త్వరలో అదనంగా 200 పడకల ఏర్పాటు
✷ రోగుల సమస్యలపై ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 9 :** కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి (జీజీహెచ్)ని సందర్శించిన ఆయన పలు విభాగాలను పరిశీలించి, రోగులు, బంధువులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కూటమి ప్రభుత్వంలో జీజీహెచ్‌లో వైద్య సేవల నాణ్యత గణనీయంగా పెరిగిందన్నారు. ప్రస్తుతం 1,800కు ఓ పి లు చేరుకోవడం ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో పెరిగిన విశ్వాసానికి నిదర్శనమన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్లలో ఓపీ సంఖ్య నాలుగు రెట్లు పెరిగిందన్నారు. , సిఎస్ఆర్ నిధులు, ప్రభుత్వ సహకారంతో మౌలిక సదుపాయాలను మెరుగుపరచమన్నారు. నాలుగైదు సంవత్సరాలుగా నిలిచిపోయిన నియామక ప్రక్రియలను పునరుద్ధరించి మొదటి నోటిఫికేషన్ లో 39 పోస్టులు, రెండో నోటిఫికేషన్ లో 60 పోస్టులు భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. మొత్తం 99 మంది సిబ్బందిని రెండు నెలల్లో నియమించే ప్రక్రియ పూర్తవుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న 580 పడకలు సరిపోని పరిస్థితిఉన్నందున, క్రిటికల్ కేర్ బ్లాక్‌ను త్వరలో ప్రారంభించి అదనంగా సుమారు 200 పడకలు అందుబాటులోకి తీసుకువస్తోందన్నారు. ఎంఆర్ఐ, సీటీ స్కాన్, ఎక్స్‌రే సేవల్లో సమస్యలను అధిగమించామని చెప్పారు. రూ.70 లక్షల వ్యయంతో అదనంగా ఒక ఎక్స్‌రే యంత్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల ఎక్స్‌రే నివేదికలు వేగంగా అందుతున్నాయని తెలిపారు. ఆసుపత్రిలో ఇంకా కొన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్, నాయకులు సలాది ఆనంద్, , కేబుల్ మురళి, ఆసుపత్రి కమిటీ సభ్యులు, ఆసుపత్రి అధికారులు, సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

# ఆదివాసీల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

## యోగాంధ్ర కార్యక్రమాన్ని స్వాగతిస్తున్నాం : ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 9** :గిరిజనుల శారీరక, మానసిక ఆరోగ్యానికి తోడ్పడే యోగాంధ్ర--2026 కార్యక్రమాన్ని ఆదివాసి గిరిజన సంఘం స్వాగతిస్తున్నప్పటికీ, ఆదివాసీల మనుగడ, హక్కుల పరిరక్షణ, ఉపాధి అవకాశాలు, అటవీ హక్కుల చట్టం అమలుకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు డిమాండ్ చేశారు.సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, పోలవరం జిల్లా కలెక్టరేట్ ఆధ్వర్యంలో అడవులు, ఆదివాసీల సంక్షేమం అంశంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమం గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. అయితే యోగా సాధనతో మాత్రమే గిరిజన సంక్షేమం పూర్తికాదని, ఐటీడీఏ పరిధిలో గిరిజనుల ప్రాథమిక హక్కులు, ఉపాధి, అటవీ హక్కుల చట్టం సమర్థవంతమైన అమలు, వైద్య సదుపాయాల బలోపేతంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.గిరిజన ప్రాంతాల్లో పోషకాహార లోపం, రక్తహీనత, మలేరియా వంటి వ్యాధుల నివారణకు శాశ్వత వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆదివాసీల సంప్రదాయ జీవన విధానం, ప్రకృతితో మమేకమైన సంస్కృతి, రేలా వంటి సంప్రదాయ నృత్యాలను గౌరవిస్తూ యోగా కార్యక్రమాలను అనుసంధానం చేయాలని సూచించారు.యోగాంధ్ర కార్యక్రమాలను కేవలం పాల్గొనేవారి సంఖ్యలకు పరిమితం చేయకుండా, గిరిజన గ్రామాల్లో సామాజిక ఐక్యత, ప్రభుత్వ సేవలపై విశ్వాసం పెంపొందించే విధంగా అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత యోగా శిక్షణ, మాస్టర్ ట్రైనర్ అవకాశాలను గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అదే సమయంలో క్యూఆర్ కోడ్‌లు, డిజిటల్ సాంకేతికతను కేవలం నమోదు ప్రక్రియకే పరిమితం చేయకుండా, టెలి-మెడిసిన్, డిజిటల్ విద్య, అటవీ హక్కుల దరఖాస్తుల వేగవంతమైన పరిష్కారానికి వినియోగించాలని జిల్లా యంత్రాంగానికి సూచించారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# నగరంలో ఫ్యాషన్ మార్ట్ బట్టల దుకాణంలో అగ్నిప్రమాదం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 9:**నగరంలో మరో బట్టల దుకాణం లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. వారం రోజుల క్రితం మెయిన్ రోడ్ లో బట్టల దుకాణం అగ్నికి ఆహుతయి సుమారు రూ .80 లక్షలు ఆస్తి నష్టం జరిగిన సంగతి విధితమే. అటువంటి సంఘటనే మరోసారి నగరంలోని స్థానిక లాలాచెరువు రోడ్ లోని ఫ్యాషన్ మార్ట్ బట్టల దుకాణంలో మంగళవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఉదయం పూట షాప్ తెరవడానికి సిబ్బంది రాగా అండర్ గ్రౌండ్ లో గోడౌన్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి బట్టల్లోడు దగ్ధమైందని షాపు తెరవగానే పెద్ద ఎత్తున పొగ ,వాసన బయటకు వెలవడడంతో సిబ్బంది బయటకు పరుగు తీశారు. వెంటనే త్రీ టౌన్ పోలీసులకు, ఫైర్ శాఖకు సమాచారం అందించారు. రెండు ఫైర్ ఇంజన్ తో సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

## టూ టౌన్ పరిధిలో చైన్ స్నాచర్ కు రిమాండ్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 9:**
స్థానిక టూ టౌన్ పరిధిలో ఈనెల రాత్రి 8.00 గంటల సమయం లో గోదావరి బండ్ రోడ్డు, సరస్వతి ఘాట్ వద్ద నుండి గోరక్షణపేట కు చెందిన పప్పుల నాగ మల్లిక, నడుచుకుంటూ వస్తుండగా గుర్తుతెలియని యువకుడు ఆమె మెడలో వున్న బంగారు మంగళసూత్రం త్రాడు (బరువు సుమారు 44 గ్రాములు) ని తెంపుకొని వెళ్లిపోయాడు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు. 89/2026 , 304(2) గా కేసు నమోదు చేసి విచారణచేపట్టారు. సూపరింటెం డెంట్ ఆఫ్ పోలీస్ నరసింహ కిశోర్ ఆదేశాల మేరకు దర్యాప్తు లో భాగంగా సి ఐ శివ గణేష్ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పాత నేరస్తుల కదలికలపై దృష్టి సారించి ఎస్ ఐ శ్యామ్ సుందర్, వారి స్టేషన్ సిబ్బంది తో సోమవారం రాత్రి గోదావరి బండ్ రోడ్, సుబ్బాయమ్మ ఘాట్ వద్ద ఒక వ్యక్తి అనుమానాస్పదం గా తిరుగుచున్నట్లు సమాచారం రాగా పోలీస్ వారిని చూసి ఆ యువకుడుని అదుపులోకి తీసుకొన్నారు. మధ్యవర్తుల సమక్షంలో ప్రశ్నించగా అతను తన పేరు నాగులపల్లి సాయి కుమార్( 29 ), మేరక వీధి, ఉల్లిమేశ్వరం గ్రామము, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా అని సిఐ శివ గణేష్ తెలిపారు. అతని పై వివిధ పోలీస్ స్టేషన్లో దొంగతనం కేసులు ఉన్నట్లు తెలిసిదని . గత 24.తేది రాత్రి , సరస్వతి ఘాట్ లో మంగళసూత్రం త్రాడు (బరువు సుమారు 44 గ్రాములు) ని తెంపుకొని వెళ్లిపోయినట్లు అంగీకరించినట్లు తెలిపారు. మళ్లీ నేరం చేద్దామని, సుబ్బాయమ్మ ఘాట్ వద్దకు రాగా పోలీస్ లు పట్టుకొన్నట్లు తెలిపారు. అతనితో దొంగిలించిన బంగారు మంగళసూత్రం త్రాడు ను పెద్దాపురం ముత్తూట్ ఫిన్ కార్పొరేషన్ లో 4,00,000/- లకు తాకట్టు పెట్టినట్లు తెలిపారు. ఎస్ ఐ అతనిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టు కు పంపించారు. ఈ సందర్భంగా మహిళలు తమ ప్రయాణసమయంలో అత్యంత అప్రమత్తత గా వుండాలని, అపరిచిత వ్యక్తులను నమ్మరాదని తమ వస్తువులని భద్రంగా చూసుకోవాలని ఏదైనా అనుమానం వస్తే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సి ఐ శివ గణేష్ సూచించారు. దర్యాప్తు లో చాక చక్యంగా వ్యవహరించి ముద్దాయి ని పట్టుకున్న సి ఐ ని వారి సిబ్బందిని ఎస్ పి అభినందించారు.

## నేడు మండల అధ్యక్షులతో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి సమావేశం



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 9** :పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయిలో సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా బుధవారం మండల స్థాయిలో సమావేశాలు నిర్వహిం చనున్నట్లు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి తెలిపారు.జాతీయ, రాష్ట్ర పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు ఉదయం 10 గంటలకు తమ తమ మండలాల్లో క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, సీనియర్ నాయకులు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని ఆమె సూచించారు.అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు రంపచోడవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తన అధ్యక్షతన 11 మండలాల పార్టీ అధ్యక్షులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ కార్యక్రమాల అమలు, సభ్యత్వ నమోదు, క్షేత్రస్థాయి సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. మండల స్థాయిలో నిర్వహించే సమావేశాల వివరాలు, ఫొటోలను 'మై టీడీపీ' యాప్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని ఎమ్మెల్యే శిరీషాదేవి సూచించారు.

# వేటమామిడిలో ఆపరేషన్ దండయాన పై అవగాహన కార్యక్రమం..






**అడ్డతీగల ,పెన్ పవర్, జూన్ 09;** అడ్డతీగల మండలం వేటమామిడి గ్రామంలో అడ్డతీగల పోలీసులు ఆధ్వర్యంలో ఆపరేషన్ దండయాన అనే కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల సీఐ ఎం. గజేంద్ర కుమార్ మాట్లాడుతూ ఆడపిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మైనర్ బాలికలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని అలానే ఆడపిల్లలను యువకులు ఎవరైనా ర్యాగింగ్ చేసినట్లు పోలీస్ దృష్టికి వచ్చినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు. అలానే గంజాయి నాటు సారా వంటివి విక్రయించిన, అమ్మకాలు సాగించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. అడ్డతీగల ఎస్సై బి. వినోద్ మాట్లాడుతూ మైనర్ బాలికల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే తగు చర్యలు తీసుకుంటామని యువత సక్రమమైన మార్గంలో నడవాలని ఆయన తెలిపారు. అడ్వకేట్ కె.వి రమణ మూర్తి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి గిరిజన గ్రామాలలో తమ వంతుగా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని, గతంలో గిరిజన గ్రామాలలో ఆడపిల్లలకు 12 సంవత్సరాల నిండిన వెంటనే వివాహాలు చేసేవారని ,ఒకరిద్దరూ బిడ్డలు పుట్టేసరికి అనారోగ్య కారణాలు అలానే యుక్త వయసులోనే వృద్ధాప్య చాయలు కనపడేవని ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని అవగాహన కార్యక్రమాలు నిర్వహించేవారుమని, ప్రస్తుతం కొంతవరకు వివాహ విషయంలో ఏజెన్సీ ప్రాంతంలో మార్పు వచ్చిందని అడ్వకేట్ రమణమూర్తి తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఈ. స్వప్న కుమారి మాట్లాడుతూ ముఖ్యంగా యువత పెడదారి పడుతుందని, పిల్లలను ప్రతిక్షణం కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, ముఖ్యంగా పిల్లలు సెల్ ఫోన్ కు బానిసలు అవుతున్నారని దీనివలన చెడు మార్గాలకు సులువుగా అలవాటు పడుతున్నారని దీనివలన భవిష్యత్తు తరాలకు తీవ్రమైన నష్టం కలుగుతుందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఈ. స్వప్న కుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వేటమామిడి గ్రామ పెద్దలు, గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం...



**అడ్డతీగల ,పెన్ పవర్, జూన్09:**అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రం లో ?బ్రెయిన్ ట్యూమర్ బాధితులకు వైద్యంతో పాటు మానసిక ధైర్యం ఎంతో అవసరం అని కౌన్సిలర్ నారే. వాసు అన్నారు.
ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గవర్నమెంట్ హాస్పిటల్ సుపరిటెండెంట్ పి. మహేష్ రెడ్డి మాట్లాడుతూ బ్రెయిన్ ట్యూమర్ (మెదడు గడ్డలు) బారిన పడిన రోగులకు కేవలం శారీరక చికిత్స మాత్రమే సరిపోదని, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపే మానసిక మద్దతు మరియు కౌన్సిలింగ్ ఎంతో కీలకమని డాక్టర్ మహేష్ రెడ్డి అభిప్రాయపడ్డారు.
ఈ సందర్భంగా కౌన్సిలర్ నారే. వాసు మాట్లాడుతూ బ్రెయిన్ ట్యూమర్ అని తెలియగానే రోగులు, వారి కుటుంబ సభ్యులు తీవ్రమైన ఆందోళనకు, నిరాశకు లోనవుతుంటారు అని ఈ భయం వారి ఆరోగ్యాన్ని మరింత క్షీణింపజేస్తుంది అని అయితే ఆధునిక వైద్య రంగంలో దీనికి అద్భుతమైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయి అన్నారు. ప్రాథమిక దశలోనే లక్షణాలను గుర్తించి సరైన వైద్యులను సంప్రదిస్తే, ప్రాణాపాయం నుండి సులభంగా బయటపడవచ్చుఅని వాసు తెలిపారు.
ఈ సందర్భంగా ?తలనొప్పి, వాంతులు, చూపు మసకబారడం, ఫిట్స్ లేదా ప్రవర్తనలో ఆకస్మిక మార్పులు వంటి లక్షణాలు కనిపిస్తే, నిర్లక్ష్యం చేయకుండా తగిన పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ మహేష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ప్రతి వారం లాగే వచ్చిన పేషెంట్స్ కి మజ్జిగ పంపిణి కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమం లొ హాస్పిటల్ డాక్టర్లు సిబ్బందితది పాల్గొన్నారు.

# శంఖవరం గ్రామం లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

**శంఖవరం వీఆర్వో తాటిపాక అచ్యుతం**

**శంఖవరం పెన్ పవర్ జూన్ 09 :-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు రాష్ట్రవ్యాప్తంగా జూన్ 15, 2026 నుండి జూలై 14, 2026 వరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఇందులో భాగంగా శంఖవరం గ్రామంలోని ప్రతి ఓటరు తమ ఓటు హక్కును భద్రపరుచుకోవడానికి మరియు జాబితాలో వివరాలను సరిచూసుకోవడానికి సిద్ధం కావాలని గ్రామ రెవిన్యూ అధికారి తాటిపాక అచ్యుతం కోరారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అందువల్ల ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అమలులో భాగంగా జూన్ 15వ తేదీ నుండి బూత్ లెవల్ అధికారులు ( బిఎల్ఓ ) ఇంటింటికీ వచ్చి వివరాలను సేకరిస్తారు. కావున గ్రామ ప్రజలందరూ ఒక కలర్ ఫోటో మరియు ఆధార్ కార్డు లేదా తత్సమాన గుర్తింపు కార్డును సిద్ధంగా ఉంచుకోవాలి. ముఖ్యంగా కుటుంబ పెద్దల పాత వివరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, 2002 సంవత్సరంలో మీ తల్లిదండ్రులు, తాతయ్యలు లేదా నాయనమ్మలకు ఉన్న ఓటరు ఐడి (ఇ పి ఐ సి) నంబర్లను మరియు ఆ సమయంలో వారు నివసించిన ప్రాంతం వివరాలను ముందుగానే సేకరించి రాసి పెట్టుకోవాలని అధికారులు సూచించారు. సేకరించిన ఈ పూర్తి వివరాలను ఇంటికి వచ్చే బి.ఎల్. ఓ లకు అందజేయడం ద్వారా మీ ఓటు జాబితాలో సురక్షితంగా నమోదవుతుంది. ఈ ప్రక్రియలో గ్రామంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావడం చాలా ముఖ్యం. నిరక్షరాస్యులకు, వృద్ధులకు మరియు ఈ కార్యక్రమం గురించి తెలియని వారికి గ్రామస్తులందరూ అవగాహన కల్పించి, అందరికీ సమాచారం చేరవేయాలని కోరుతున్నాము. ఓటర్లందరూ బి.ఎల్.ఓ లకు పూర్తి సహకారం అందించడం ద్వారా ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా శంఖవరం గ్రామ రెవిన్యూ అధికారి తాటిపాక అచ్యుతం కోరారు. తమ ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని, కావున నిర్ణీత గడువులోగా ఈ వివరాలను సమర్పించి ఓటరు జాబితాలో మీ పేరును నిర్ధారించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పిల్లలకు తొలి వెయ్యి రోజులు అతి కీలకమైనవి నవచేతన శిక్షణా తరగతుల్లో ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మి






**గండేపల్లి, పెన్ పవర్, జూన్, 9**
పిల్లలు జన్మించిన దగ్గర నుండి వెయ్యి రోజులు ఎంతో కీలక మైనవని కాకినాడ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మి తెలిపారు. నవసేతన శిక్షణ తరగతుల్లో భాగంగా మంగళవారం గండేపల్లి మండలం మల్లేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జగ్గంపేట సి డి పి ఓ ఆధ్వర్యంలో నిర్వహించిన నవచేతన శిక్షణా తరగతులకు ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ
ఈ శిక్షణలో 'నవచేతన' చరవాణి సాధనం ద్వారా పిల్లల ఎదుగుదలను శాస్త్రీయంగా అంచనా వేయడం, ఎదుగుదలలో జాప్యాలను తొలిదశలోనే గుర్తించే విధానాలపై అవగాహన కల్పిస్తున్నాము అన్నారు.
పిల్లల జీవితంలో తొలి వెయ్యి రోజులు అత్యంత కీలకమని, ఈ దశలో తగిన పోషణ, ఆరోగ్య సంరక్షణ, నేర్చుకునే అవకాశాలు కల్పిస్తే వారి భవిష్యత్తుకు బలమైన పునాది పడుతుందని చెప్పారు. 'నవచేతన' ద్వారా పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులు, పోషకాహార లేమి, ఎదుగుదల జాప్యాలు, దివ్యాంగతలు అనే 4 రకాల సమస్యలను ముందుగానే గుర్తించి తగిన సేవలకు అనుసంధానం చేయవచ్చని వివరించారు
'నవచేతన' సాధనంతో పిల్లల పెద్ద కదలికలు, చిన్న కదలికలు, మాట నైపుణ్యం, తెలివి ఎదుగుదల, సామాజిక-భావోద్వేగ ఎదుగుదలను అంచనా వేయవచ్చని తెలిపారు. పరిశీలనలో గుర్తించిన పిల్లలను అవసరమైతే వైద్య సేవలకు, డిఐఈసి కేంద్రం కు పంపుతామని తెలిపారు. సీడీపీఓ పూర్ణిమ మాట్లాడుతూ, 'నవచేతన' అనేది కేవలం పరిశీలన సాధనం మాత్రమేనని, ఇది తుది నిర్ధారణ కాదని, తుది నిర్ధారణ వైద్య నిపుణులే చేస్తారని స్పష్టం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలను చిన్నారుల సమగ్ర అభివృద్ధి కేంద్రాలుగా బలోపేతం చేయడంలో ఈ కార్యక్రమం కీలకమని అన్నారు.
ఈ కార్యక్రమంలో గండేపల్లి డాక్టర్ సురేంద్ర, ఎం ఎల్ హెచ్ పి లు, పర్యవేక్షకులు అమ్మాజీ, కరీమున్నిసా, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొనగా ఉదయం నుండి సాయంకాలం వరకు శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది

# గండేపల్లి లో గుర్తుతెలియని వ్యక్తి మృతి



**గండేపల్లి, పెన్ పవర్, జూన్, 9:** మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో గండేపల్లి మండల కేంద్ర మైన గండేపల్లి గ్రామంలో గ్రామ జాతీయ రహదారి ఆనుకుని ఉన్న ఎన్టీఆర్ విగ్రహం దిమ్మపై గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు, స్థానికులు పోలీసుల వివరాలు మెరకు నిన్న రాత్రి అక్కడ పడుకొని ఉన్న ఉన్నట్లుగా మంగళవారం మధ్యాహ్నం అయినప్పటికీ లెగకపోవడంతో అనుమానం వచ్చి స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు దీంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్ట్మార్టం నిమిత్తం తరలించామని తెలిపారు మృతుడు కీ తెల్ల రంగు సార్లు చొక్కా ఎరుపు రంగు నిక్కర్ తెల్ల వెంట్రుకలతో గుండు సుమారు 60 సంవత్సరాలు గలిగి ఉండవచ్చు వ్యక్తి ఆచూకీ తెలిసినవారు గండేపల్లి పోలీస్ స్టేషన్లో సంప్రదించ గలరని స్థానిక పోలీసులు కోరారు.

# పింక్ వైబ్స్‌లో నభా నటేష్... ఫ్యాన్స్‌ను ఫిదా చేసిన లక్కీ లుక్!



టాలీవుడ్ 'ఇస్మార్ట్ బ్యూటీ' నభా నటేష్ తన సరికొత్త ఫోటోషూట్‌తో ఇంటర్నెట్‌లో సెన్సేషన్ సృష్టిస్తోంది. సాంప్రదాయ దుస్తుల్లో ఆమె దేవకన్యలా మెరిసిపోతున్న స్టూడియో పోర్ట్రెయిట్ పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాను ఊపేస్తున్నాయి. కేవలం మోడ్రన్ దుస్తుల్లోనే కాదు, ట్రెడిషనల్ లుక్‌లోనూ తనను కొట్టేవారే లేరని ఈ కన్నడ కస్తూరి నిరూపించింది. "ఽష్టవ ంశీట్అవంం శీట ంఱఎజాశ్రీఎ ఎవఱఅస్త్ర" అంటూ నభా పెట్టిన క్యాప్షన్, ఆమె క్యూట్ స్మైల్ అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. ఆ విశేషాలు ఇప్పుడు చూద్దాం.

**దేవకన్యలా మెరిసిన ఇస్మార్ట్ పాప:**

ఈ లేటెస్ట్ ఫోటోషూట్‌లో నభా నటేష్ వేసుకున్న కాస్ట్యూమ్ చాలా రిచ్‌గా, క్లాసిక్‌గా ఉంది. ప్యాస్టెల్ డస్టీ-రోజ్ కలర్ జార్జెట్ చీరపై చేసిన జర్దోజీ ఎంబ్రాయిడరీ, చిన్న చిన్న క్రిస్టల్ డిజైన్స్ ఆమెకు రాయల్ లుక్ తెచ్చిపెట్టాయి. ఇక దీనికి మ్యాచింగ్‌గా బంగారు తీగలతో హెవీగా వర్క్ చేసిన షీర్ బ్లౌజ్, దానికి ఉన్న టాసెల్ స్లీవ్స్ డ్రెసింగ్ స్టైల్‌ను మరింత నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లాయి.

**ముత్యాల హారం.. తలలో గులాబీలు:**

ఈ ట్రెడిషనల్ లుక్‌కు తగ్గట్టుగా నభా జ్యువెలరీ సెలక్షన్ కూడా అద్భుతంగా ఉంది. మెడలో కుందన్ పెండెంట్ ఉన్న ముత్యాల చోకర్ నెక్లెస్, చేతులకు సాంప్రదాయ బంగారు గాజులు ధరించింది. వీటన్నింటికీ మించి, తన జుట్టును వెనక్కి చక్కగా లో-బన్‌లా ముడివేసి, దానికి అలంకరించిన తాజా పింక్ గులాబీ పువ్వులు ఆమె అందాన్ని రెట్టింపు చేశాయి. లైట్ మేకప్, న్యూడ్-పింక్ లిప్‌స్టిక్‌తో నభా వెలిగిపోయింది.

**2026లో రెండు భారీ పాన్ ఇండియా సినిమాలు:**

'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో రామ్ పోతినేని సరసన నటించి టాలీవుడ్‌లో తిరుగులేని క్రేజ్ తెచ్చుకున్న నభా నటేష్, ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత కీలకమైన దశలో ఉంది. ఆమె నటిస్తున్న రెండు భారీ సినిమాలు నాగబంధం, స్వయంభూ ఈ ఏడాది రిలీజ్ కు సిద్ధంగా ఉన్నాయి. ఇక ఈ రెండు సినిమాలు ఆమె కెరీర్‌ను మరో మలుపు తిప్పడం ఖాయంగా కనిపిస్తోంది.గ్లామర్ షోతో కుర్రాళ్ల గుండెల్లో మంటలు పెట్టే నభా నటేష్, ఇలా పద్ధతైన పట్టుచీర లాంటి సాంప్రదాయ లుక్‌లో కనిపించేసరికి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. ఇన్స్టాగ్రామ్‌లో ఈ ఫోటోలు పెట్టిన కొద్దిసేపట్లోనే లక్షల్లో లైకులు, కామెంట్ల వర్షం కురుస్తోంది. అటు నటనలో, ఇటు ఫ్యాషన్‌లో ఎప్పటికప్పుడు తన వైవిధ్యాన్ని చూపిస్తున్న ఈ ఇస్మార్ట్ బ్యూటీ రాబోయే పాన్ ఇండియా సినిమాలతో బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి.

ఆధునిక పవర్ డ్రెస్సింగ్ లుక్‌తో చిక్ ఇండోర్ పోర్ట్రెయిట్‌లో రుక్సార్ ధిల్లాన్ స్టన్స్



## ఆఫ్ఘన్‌తో వన్డే సిరీస్.. భారత్ తుది జట్టు ఇదేనా?





ఆఫ్ఘనిస్తాన్‌తో ముల్లన్‌పూర్ వేదికగా జరిగిన ఏకైక టెస్టులో ఇన్నింగ్స్, 300 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి టీమిండియా సిరీస్‌ను గ్రాండ్‌గా ఆరంభించింది. ఈ టెస్టు ద్వారా భారత జట్టుకు కావాల్సినంత ప్రాక్టీస్ లభించింది. ముఖ్యంగా లెఫ్టార్మ్ స్పిన్నర్ మానవ్ సుతార్ లాంటి యువ ఆటగాడు తనను తాను నిరూపించుకోవడానికి ఇదొక చక్కని వేదికగా నిలిచింది. టెస్టు మ్యాచ్ ముగియడంతో ఇప్పుడు అందరి దృష్టి జూన్ 13, 17, 20 తేదీల్లో జరగబోయే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌పై పడింది.

**కోహ్లి ఔట్.. రోహిత్, హార్దిక్ ఇన్:**

గాయం కారణంగా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఈ వన్డే సిరీస్‌కు దూరం కావడంతో, అతడి స్థానంలో యశస్వి జైస్వాల్‌ను సెలక్టర్లు జట్టులోకి తీసుకున్నారు. మరోవైపు, చాలా రోజుల తర్వాత ఇషాన్ కిషన్ సైతం వన్డే జట్టులో స్థానం దక్కించుకున్నాడు. ఇక గాయాల నుంచి కోలుకున్న ఓపెనర్ రోహిత్ శర్మ, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా పూర్తి ఫిట్‌నెస్ సాధించి జట్టులో చేరారు. దీంతో తొలి వన్డేలో భారత తుది జట్టు కూర్పుపై క్రికెట్ వర్గాల్లో ఆసక్తికర చర్చ కొనసాగుతుంది.

ఇషాన్ కిషన్ ఫుల్ ఫామ్‌లో ఉన్నా.. జైస్వాల్‌కే నా ఓటు! టీమిండియా మాజీ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడుతూ.. తొలి వన్డే కోసం తన అంచనా జట్టును ప్రకటించారు. ఐపీఎల్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున 602 రన్స్ చేయడంతో పాటు కెప్టెన్‌గానూ దుమ్ములేపిన ఇషాన్ కిషన్‌ను పక్కన పెట్టడం గమనార్హం. టీ20 వరల్డ్ కప్ 2026లోనూ రాణించిన ఇషాన్ కంటే.. యశస్వి జైస్వాల్‌కే తుది జట్టులో పెద్దపీట వేయాలని అభిషేక్త నాయర్ సూచించారు.

**బ్యాటింగ్ లిస్ట్ ఇదే:**

తొలి వన్డేలో కెప్టెన్ శుబ్‌మన్ గిల్‌తో కలిసి రోహిత్ శర్మ ఓపెనింగ్ చేసే అవకాశం ఉంది. విరాట్ కోహ్లి లేని వన్‌డౌన్ (నెం.3) స్థానంలో యశస్వి జైస్వాల్‌కి అవకాశం ఇవ్వాలి.. మూడో స్థానంలోనూ జైస్వాల్ బాగా రాణిస్తాడు.. శ్రేయస్ అయ్యర్ నాలుగో స్థానంలో, కేఎల్ రాహుల్ ఐదో స్థానంలో ఆడనుండగా, హార్దిక్ పాండ్యా, వాషింగ్టన్ సుందర్, హర్ష్ దూబే వరుసగా 6, 7, 8 స్థానాల్లో బ్యాటింగ్‌కు చేయాలని అభిషేక్ నాయర్ వెల్లడించారు. ఇక తన జట్టులో అర్ష్‌దీప్ సింగ్‌తో పాటు గుర్నూర్ బ్రార్కు చోటివ్వగా, స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ను తీసుకున్నాడు.

**ఐపీఎల్ ప్రదర్శనల లెక్కలు ఇవే:**

ఇషాన్ కిషన్ (SRH): ఐపీఎల్ 2026లో 602 పరుగులతో వీరవిహారం చేశాడు. అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు.

యశస్వి జైస్వాల్ (RR): రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్‌గా 16 మ్యాచ్‌లలో 427 రన్స్ సాధించాడు.

ప్రస్తుత ఫామ్ దృష్ట్యా ఇషాన్‌ను ఆడించే అవకాశాలు ఎక్కువగా ఉన్నప్పటికీ, అభిషేక్ నాయర్ మాత్రం జైస్వాల్ వైపే మొగ్గు చూపడం విశేషం.

**తుది జట్టు అంచనా:**

1 రోహిత్ శర్మ ఓపెనర్
2 శుబ్‌మన్ గిల్ ఓపెనర్ & కెప్టెన్
3 యశస్వి జైస్వాల్ -టాప్ ఆర్డర్ బ్యాటర్
4 శ్రేయస్ అయ్యర్ -మిడిల్ ఆర్డర్ బ్యాటర్
5 కేఎల్ రాహుల్ -వికెట్ కీపర్ బ్యాటర్
6 హార్దిక్ పాండ్యా -ఆల్‌రౌండర్
7 వాషింగ్టన్ సుందర్ -ఆల్‌రౌండర్
8 హర్ష్ దూబే -ఆల్‌రౌండర్
9 కుల్దీప్ యాదవ్ -స్పెషలిస్ట్ స్పిన్నర్
10 అర్ష్‌దీప్ సింగ్ -పేసర్
11 గుర్నూర్ బ్రార్ -పేసర్

# క్రికెట్ ఆడిన ఇంగ్లాండ్ ఫుట్‌బాల్ టీమ్.. నెట్టింట వీడియోలు వైరల్!

ఫిఫా వరల్డ్ కప్ 2026 మెగా టోర్నమెంట్‌కు సమయం దగ్గరపడుతుండటంతో అన్ని జట్లు సన్నాహకాల్లో మునిగిపోయాయి. అయితే, మైదానంలో ఎప్పుడూ అత్యంత సీరియస్‌గా ఫుట్‌బాల్ ప్రాక్టీస్ చేసే ఇంగ్లాండ్ (జుఅస్త్రశ్రీఖఅం) జట్టు.. ఈసారి రూట్ మార్చింది. తమ ట్రైనింగ్ సెషన్‌లో కాసేపు ఫుట్‌బాల్‌ను పక్కన పెట్టి, చేతికి క్రికెట్ బ్యాట్ పట్టి సందడి చేసింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన విజువల్స్ నెట్టింట తెగ హల్‌చల్ చేస్తున్నాయి.





**ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో క్రికెట్:**

ఇంగ్లాండ్ క్రీడా సంస్కృతిలో క్రికెట్‌కు చాలా ప్రత్యేకమైన స్థానం ఉంది. వరల్డ్ కప్ క్యాంప్‌లో ఆటగాళ్ల ఒత్తిడిని తగ్గించడానికి కోచింగ్ స్టాఫ్ ఈ వినూత్న ప్లాన్ వేశారు. ఫుట్‌బాల్ స్టార్స్ అందరూ బ్యాట్లు, బాల్స్ పట్టుకుని సాంప్రదాయ క్రికెట్ ఆడుతూ ఎంజాయ్ చేశారు. ప్లేయర్స్ మధ్య ఉన్న పోటీతత్వం, హాస్యం ఈ సెషన్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కొందరు ఇంగ్లాండ్ ఫుట్‌బాల్ ప్లేయర్స్ మైదానంలో అద్భుతమైన బ్యాటింగ్, ఫీల్డింగ్ స్కిల్స్ ప్రదర్శించారు.

**ఒత్తిడిని జయించేందుకే ఈ ప్లాన్:**

సుదీర్ఘమైన వరల్డ్ కప్ టోర్నమెంట్‌కు ముందు ఆటగాళ్లు మానసికంగా అలసిపోకుండా , జట్టులో ఐక్యతను పెంపొందించడానికి ఇలాంటి భిన్నమైన క్రీడలను ట్రైనింగ్ షెడ్యూల్‌లో చేర్చడం ఒక వ్యూహమని కోచింగ్ సిబ్బంది తెలిపారు. నిరంతరం ఒకే రకమైన ప్రాక్టీస్ చేయడం కంటే.. ఇలా కాసేపు వేరే ఆట ఆడటం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. ప్లేయర్స్ మధ్య బాండింగ్ కూడా పెరుగుతుందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**నెట్టింట అభిమానుల కామెంట్స్ వర్షం:**

ఇంగ్లాండ్ ప్లేయర్స్ క్రికెట్ ఆడుతున్న వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఈ సందర్భంగా మా ఫుట్‌బాల్ హీరోలు క్రికెట్‌లోనూ సెంచరీ కొట్టేలా ఉన్నారు అంటూ ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు. స్టేడియం వెలుపల కనిపిస్తున్న ఈ సంతోషం, ఐక్యత.. 'త్రీ లయన్స్' (ఽష్త్రతీవవ ూఱశీఅం) వరల్డ్ కప్ బరిలోకి దిగినప్పుడు కూడా కొనసాగి, జట్టుకు విజయాలను తెచ్చిపెట్టాలని ఇంగ్లాండ్ అభిమానులు ఆశిస్తున్నారు.

## ఐర్లాండ్, ఇంగ్లాండ్ సిరీస్‌లకు ముందు భారత్‌కి షాక్.. గాయంతో సిరాజ్ ఔట్, అతడికి ఛాన్స్!

ఐర్లాండ్, ఇంగ్లాండ్‌లతో త్వరలో జరగబోయే టీ20 సిరీస్‌ల కోసం బీసీసీఐ జూన్ 6వ తేదీన భారత జట్టును ప్రకటించింది. గాయాలు, సీనియర్లకు విశ్రాంతి, సరికొత్త రికార్డులతో ఈ జట్టు ఎంపిక ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది. అయితే, ఈ సిరీస్ ల కంటే ముందే భారత జట్టుకి బిగ్ షాక్ తగిలింది. ఇండియన్ స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్ చీలమండ గాయంతో దూరం అయ్యాడు.



**మహమ్మద్ సిరాజ్ ఔట్.. ప్రసిద్ధ్ కృష్ణ ఇన్!**

భారత స్టార్ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ గాయం కారణంగా ఈ రెండు టీ20 సిరీస్‌లకు దూరమయ్యాడు. ఐపీఎల్ 2026 (ఖూా 2026) ఫైనల్‌లో గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్ సందర్భంగా సిరాజ్ మడిమకు (ూఅనశ్రీవ) గాయమైంది. ఆ నొప్పిని భరిస్తూనే అతడు ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడాడు. కానీ, రాబోయే సుదీర్ఘ అంతర్జాతీయ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని, అతడి వర్క్‌లోడ్‌ను మేనేజ్ చేయడానికి విశ్రాంతి తీసుకోవాలని బీసీసీఐ మెడికల్ టీమ్ సూచించింది. సిరాజ్ స్థానంలో గుజరాత్ టైటాన్స్ పేసర్ ప్రసిద్ధ్ కృష్ణను జట్టులోకి తీసుకున్నారు.

**కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్.. సూర్యకుమార్ కు రెస్ట్:**

ఈ జట్టు ప్రకటనలో అందరినీ ఆశ్చర్యపరిచిన విషయం ఏంటంటే.. శ్రేయస్ అయ్యర్‌ను టీ20 జట్టుకు కెప్టెన్‌గా నియమించడం.. 2026 టీ20 వరల్డ్ కప్ గెలిచిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్థానంలో అయ్యర్ పగ్గాలు చేపట్టనున్నాడు. సూర్యకుమార్ ఈ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. అలాగే యువ ఆటగాడు తిలక్ వర్మకు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు.

**సచిన్ రికార్డ్‌ను బద్దలు కొట్టిన వైభవ్:**

ఈ స్క్వాడ్ సెలెక్షన్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన హైలైట్.. 15 ఏళ్ల సంచలనం వైభవ్ సూర్యవంశీకి టీమిండియా నుంచి పిలుపు రావడం. ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆరెంజ్ క్యాప్ (ూతీఖఅస్త్రవ ఙుజూ), మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ (MVP) అవార్డులను గెలుచుకున్న వైభవ్‌కు జాతీయ జట్టులో చోటు దక్కింది.

**ఐర్లాండ్, ఇంగ్లాండ్ టీ20 సిరీస్‌లకు భారత జట్టు:**

శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శివం దూబే, తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్, వైభవ్ సూర్యవంశీ, ప్రసిద్ధ్ కృష్ణ.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965